



RNI : APBIL/2023/86665


# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 73 | శుక్రవారం 31 - 10 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 73 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 31 FRIDAY OCTOBER 2025 | PAGES : 8 | Rs :2-00

## యువతకు ఉద్యోగాల గేట్‌వేగా

# 'నైపుణ్యం' పోర్టల్, ప్రతి నెల జాబ్ మేళాలు: ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి: యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్‌వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 నాటికి 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలని అన్నారు. గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.

**క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ : లోకేశ్**

క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని, స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరులను అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా 'నైపుణ్యం' పోర్టల్‌ను తీర్చిదిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలో ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు.


**అన్ని శాఖలు, విభాగాల డేటా అనుసంధానం**

ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్‌ను సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు. ఎక్కడ, ఏ రంగంలో శిక్షణ అందిస్తున్నాం, జాబ్ మేళాలు ఏ ప్రాంతంలో నిర్వహిస్తున్నాం, ఏయే సంస్థల్లో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనే దానిపై పోర్టల్ నుంచి అభ్యర్థులకు సమాచారం అందేలా తీర్చిదిద్దామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యేలా ఏఐ సిమ్యులేటర్ సైతం నైపుణ్యం పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు.

**విదేశీ భాషల్ని నేర్చుకునేలా శిక్షణ**

'పోర్టల్‌లో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, వివిధ విద్యా సంస్థలతో పరిశ్రమలు, సంస్థలను అనుసంధానించాలి. విద్యా సంస్థలకు ఫ్యూచర్ ట్రెండ్స్ తెలిసేలా చేయాలి. ప్లేస్మెంట్ వివరాలనూ ట్రాకింగ్ చేసేలా ఉండాలి. స్కిల్ టెస్టింగ్‌కు కూడా అవకాశం కల్పించాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థుల నూతన ఆవిష్కరణలను మరింత ఉన్నతీకరించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించాలి. విదేశాల్లో ఉద్యావకాశాలు సులభంగా పొందేందుకు వీలుగా ఆయా దేశాల స్థానిక భాషలను నేర్చుకునేలా శిక్షణ అందించాలి. ఏపీ ఎన్ఆర్టీ ద్వారా ఉద్యోగ సమాచారం పొందేలా చూడాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఏపీలో యువత అందరికీ ఏ రంగంలో నైపుణ్యం కావాలో దానికి సంబంధించిన శిక్షణ, ప్రస్తుతమున్న సామర్థ్యాన్ని మెరుగుపరు చుకునేలా పునఃశిక్షణ, ఉత్తమ శిక్షణ అందించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

# ఏపీలో వర్క్ ఫ్రమ్ హోంపై మరో అప్డేట్..! అర్హుల్ని తేల్చేందుకు..!






అమరావతి: ఏపీలో వర్క్ ఫ్రమ్ హోం విధానంలో ఉద్యోగాల కల్పన కోసం ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రభుత్వం ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాల్లో అర్హుల నుంచి దరఖాస్తుల్ని స్వీకరించింది. దీంతో ప్రస్తుతం నిరుద్యోగులు గా ఉన్న వారితో పాటు ఇప్పటికే ఏదో ఒక ఉద్యోగం చేస్తున్న వారు కూడా భారీ ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరిలో నుంచి అర్హుల్ని గుర్తించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. కౌశలం సర్వే పేరుతో రాష్ట్రంలో నిర్వహించిన వర్క్ ఫ్రమ్ హోం దరఖాస్తుల స్వీకరణకు రాష్ట్రంలో భారీ స్పందన వచ్చింది. ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. వర్క్ ఫ్రమ్ హోం ఆప్షన్ ఇస్తున్న నేపథ్యంలో ఇప్పటికే పలు చోట్ల పని చేస్తున్న వారు కూడా దీనికి దరఖాస్తు చేసుకున్నారు. 10వ తరగతి, ఆ పైన అర్హతలు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని మాత్రమే పేర్కొనడం, ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వారు అర్హులు కాదని చెప్పకపోవడంతో భారీగా అప్లికేషన్స్ వచ్చాయి. ఇప్పుడు వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి దరఖాస్తు దారుల్లో ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్న వారు ఎందరు, ఎలాంటి ఉద్యోగం, ఉపాధి లేని వారు ఎందరు అన్నది తేల్చాల్సి ఉంది. ఇందుకోసం ప్రభుత్వం సచివాలయాల యాప్ లో క్షేత్రస్థాయి పరిశీలన చేసి వివరాలు ఇచ్చేందుకు ఆప్షన్స్ ఇచ్చింది. ఇందులో అందుబాటులో ఉన్న వారు, చనిపోయిన వారు, ఆసక్తి లేని వారు, ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న వారు, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న వారిగా వర్గీకరించారు. ఈ కేటగిరీల్లో దరఖాస్తుదారులు ఏ కేటగిరీకి చెందిన వారో సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి వివరాలు యాప్ లో అప్ లోడ్ చేయాలి. ఇలా అందిన వివరాల మేరకు ప్రభుత్వం మరో జాబితా తయారు చేయనుంది. ఇందులో ఏ ఉపాధీ, ఉద్యోగం లేని వారికి ముందుగా వర్క్ ఫ్రమ్ హోం ఆప్షన్ తో ఉద్యోగాల కల్పన కోసం ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత మిగిలిన వారిని పరిగణనలోకి తీసుకుంటారని తెలుస్తోంది. రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హోంను కూడా కీలకంగా పరిగణిస్తోంది.

## పంట నష్టపోయిన రైతులకు హెక్టార్‌కు

# రూ. 25 వేల పరిహారం: మంత్రి అనగాని

- మొంథా తుఫాన్ నష్టంపై రేపల్లెలో మంత్రి అనగాని సమీక్ష
- తుఫాన్ నష్టాన్ని తగ్గించడం చారిత్రాత్మకమని వెల్లడి
- విపత్తు సమయంలో వైసీపీ నేతలు కనిపించలేదని విమర్శ



అమరావతి: మొంథా తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, హెక్టార్‌కు రూ. 25 వేల వరకు పరిహారం అందించే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లెలోని మున్సిపల్ కార్యాల యంలో తుఫాన్ వరద ప్రభావంపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పంట నష్టానికి సంబంధి ంచిన వివరాలను అధికారులు సేకరిస్తున్నా రని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎదురైన మొంథా తుపాను ప్రభావాన్ని తగ్గించడానికి చేసిన కృషి ఒక చరిత్ర. గత ఆరు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ మైక్రో లెవల్‌లో పరిస్థితిని పర్యవేక్షించారు. వారి కృషితోనే ప్రాణ, ఆస్తి నష్టాన్ని పెద్ద ఎత్తున నివారించగలిగాం. అనివార్య కారణాలతో ఇద్దరు మరణించడం బాధాకరం" అని అన్నారు. తుపాను సహాయక చర్యల్లో కూటమి పార్టీల నేతలు బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పాల్గొన్నారని, అయితే విపత్తు సమయంలో వైసీపీ నేతలు ఎక్కడా కనిపించలేదని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి బాధితులను పరామర్శించారని, కానీ గత ముఖ్యమంత్రి మాత్రం ఓ స్టేజీ ఏర్పాటు చేసి బాధితులను తన వద్దకే రప్పిం చుకున్నారని విమర్శించారు. తుపాను వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారిని, మత్స్యకారులను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అదనపు సహాయం అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న సహాయం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.


# అదే తుపాన్..! జగన్, షర్మిల రియాక్షన్స్‌లో ఎంత తేడా ?



అమరావతి: ఏపీలో మూడు రోజుల పాటు ప్రభావం చూపిన మొంథా తుపాను ఇప్పుడిప్పుడే శాంతిస్తోంది. దీంతో తుపాను నష్టం అంచనాల్లో ప్రభుత్వ యంత్రాంగం బిజీగా ఉంది. ఈ నేపథ్యంలో తుపాను రాజకీయాలు మొదలయ్యాయి. మఖ్యంగా తుపాను సహాయ చర్యలు, బాధితులకు అందించే సాయం విషయంలో విపక్ష పార్టీలైన వైసీపీ, కాంగ్రెస్ ఇవాళ స్పందించాయి. జగన్ తమ పార్టీ నేతలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక ఆదేశాలు ఇవ్వగా.. షర్మిల నేరుగానే విమర్శలకు దిగారు. మొంథా తుపాన్ సహాయక చర్యలు, రైతుల్ని ఆదుకోవడంపై ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ కీలక నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భేటీ అయ్యారు. తుపాను నష్టం అంచనా వేయడంతో పాటు రైతుల్ని ఆదుకునే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఆయన వైసీపీ నేతలకు ఆదేశాలు ఇచ్చారు. ఇందుకోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారికి దిశానిర్దేశం చేశారు. తమ ప్రభుత్వం ఉంటే రైతుల్ని ఆదుకునేదన్నారు. అదే సమయంలో ప్రభుత్వ తీరుపై జగన్ విమర్శలు కూడా గుప్పించారు. ఇందులో కేంద్రం గురించి మాత్రం స్పందించలేదు. మరోవైపు పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల మాత్రం కేంద్రంలో బీజేపీని ప్రధానంగా టార్గెట్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉత్తరాదిన ప్రకృతి విలయాలకు వెంటనే జాతీయ విపత్తులుగా ప్రకటించుకునే ప్రధాని మోడీ .. రాష్ట్రంపై మాత్రం మళ్లీ సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆరోపించారు. తుఫాను ధాటికి జనజీవనం అల్లకల్లోలం అయితే తమకేం పట్టనట్లు చోద్యం చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల మద్దతుతో మూడో సారి గద్దెనెక్కిన మోడీ ..ఆపద సమయంలో మొహం చాటేసి మరోసారి తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలకు పైగా నీట మునిగాయని, ఖరీఫ్ సీజన్ లో సాగైన పంటల్లో 30 శాతం పనికి రాకుండా పోయాయని, 10 లక్షల మంది రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయని షర్మిల ఆరోపించారు. ఇది రాష్ట్ర రైతాంగానికి సంభవించిన మహా విపత్తు అన్నారు. రూ.20వేల కోట్లకు పైగానే రైతులకు జరిగిన అపార నష్టం ఇది అన్నారు. కాబట్టి వెంటనే మొంథా తుఫాన్ ను జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు. ప్రళయం మిగిల్చిన నష్టం అంచనాకు ప్రత్యేక బృందాలను రాష్ట్రానికి పంపాలన్నారు. అంచనా నివేదికలొచ్చే లోపు రాష్ట్రానికి తక్షణ సహాయం కింద రూ.10 వేల కోట్లు సాయం ప్రకటించాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో పెద్దన్న పాత్ర పోషించే చంద్రబాబు కేవలం 2.88 లక్షల ఎకరాల్లోనే నష్టం జరిగినట్లు తక్కువ చేయడం భావ్యం కాదన్నారు. ఇది రైతులను కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసమే అన్నారు. ఇప్పుడైనా బాబు నోరు విప్పాలన, జాతీయ విపత్తుగా గుర్తించాలని డిమాండ్ చేయాలని సూచించారు.

## సర్దార్ పటేల్‌కు భారతరత్న ఇవ్వడానికి 41 ఏళ్లు పట్టింది

# కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్



న్యూఢిల్లీ : భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విమర్శించారు. పటేల్ మరణించిన 41 సంవత్సరాల తర్వాత ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన గుర్తుచేశా రు. సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల నేపథ్యంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. "సర్దార్ పటేల్ మరణా నంతరం ఆయన వారసత్వాన్ని చెరిపివేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. ఆయనకు భారతరత్న ఇవ్వడానికి 41 ఏళ్ల సమయం పట్టింది. కానీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అతిపెద్దదైన 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' నిర్మించి పటేల్‌కు అసలైన గౌరవాన్ని అందించారు" అని అమిత్ షా అన్నారు. సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల గురించి తెలియజేయడానికే తాను ఇక్కడికి వచ్చానని షా తెలిపారు. "భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఏకీకృతం చేయడంలో, ఏక్ భారత్ నిర్మాణంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. రేపు ఆయన 150వ జయంతి. 2014 నుంచి ప్రధాని మోదీ ప్రతి ఏటా కేవడియాకు వచ్చి ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు" అని పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31న ప్రతి సంవత్సరం భారీ పరేడ్ నిర్వహించాలని హోం మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు అమిత్ షా ప్రకటించారు. "ఈ సంవత్సరం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జిల్లాలు, పోలీస్ స్టేషన్ల స్థాయిలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తాం" అని వివరించారు. దీంతో పాటు నవంబర్ 1 నుంచి 15 వరకు ఏక్తా నగర్‌లో 'ఏక్ భారత్ పర్వ్' కార్యక్రమం ఉంటుందని, గిరిజన యోధుడు బిర్సా ముండా జయంతినాడు అది ముగుస్తుందని తెలిపారు. "సర్దార్ పటేల్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక సిద్ధాంతం. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. మహాత్మాగాంధీ నేతృత్వంలోని ఎన్నో ఉద్యమాలకు వెన్నెముకగా నిలిచారు. అందుకే గాంధీజీ ఆయనకు ప్రేమతో 'సర్దార్' అనే బిరుదు ఇచ్చారు" అని అమిత్ షా అన్నారు. దేశ సమగ్రత విషయంలో పటేల్ తీసుకున్న నిర్ణయాత్మక పాత్రను గుర్తుచేస్తూ, "ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య వేడుకల్లో ఉన్నప్పుడు, సర్దార్ పటేల్ కమాండ్ రూమ్‌లో ఉండి లక్షద్వీప్‌ను కాపాడేందుకు నావికాదళ అధికారులతో ఆపరేషన్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన నాయకత్వ పటిమ వల్లే ఆ దీవులు భారత్‌లో అంతర్భాగమయ్యాయి" అని అమిత్ షా వివరించారు.

# నల్లమడ కాలువ అంచున ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





రాయల్ జర్నలిజం (రేపల్లె) అక్టోబర్ 30 :తుఫాను ప్రభావం నేపథ్యంలో పొంగిపొర్లుతున్న నల్లమడ వాగు ప్రవాహ ఉధృతిని జిల్లా కలెక్టర్ డాక్టర్వి వినోద్ కుమార్ పరిశీలించి అధికారులకు పులు సూచనలు చేశారు.గురువారం, బాపట్ల జిల్లాలో ప్రవహిస్తున్న నల్లమడ వాగు ప్రవాహాన్ని, నల్లమడ వాగు ప్రవహిస్తున్న పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు.అప్పికట్ల రెవెన్యూ డివిజనల్ పరిధిలో ప్రవహిస్తున్న నల్లమడ వాగు ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించి ప్రస్తుత నీటి ప్రవాహం గురించి డ్రైనేజీ అధికారులను ఆయన ఆరా తీశారు. నల్లమడ వాగు లో 42 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుందని, వరద ప్రవాహం నిలకడగా ఉందని డ్రైనేజీ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. నల్లమడ వాగు ప్రవహించే తీర గ్రామాల వివరాలను బాపట్ల తాహసిల్దార్ మ్యాపు ద్వారా కలెక్టర్ కు వివరించారు.జిల్లెలమూడి డబల్ లైన్ వంతెన వద్ద నల్లమడ వాగు ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. నల్లమడ వాగులో ప్రవహించే వరదనీరు పొంగి ఇరిగేషన్ పంట కాలువలో కి వెళుతున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఇరిగేషన్ కెనాల్ ఎన్ని కిలోమీటర్లు ప్రవహిస్తుంది, ఎక్కడ కలుస్తుంది మొదలగు వివరాల పై ఆయన ఇరిగేషన్ శాఖ అధికారులను ఆరా తీశారు. పంట కాలువ 13.3 కిలోమీటర్లు ప్రవహించి ఈస్ట్ తుంగభద్ర కెనాల్ లో కలుస్తుందని ఇరిగేషన్ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఇరిగేషన్ కెనాల్ ఈస్ట్ తుంగభద్ర కాలువ మార్గంలో ఉన్న అన్ని సుయిస్ లను తెరచి నీటిని పంట కాలవల్లోకి మళ్లించాలని కలెక్టర్ తెలిపారు. నీటిని వంట కాలువలోకి తరలించేటప్పుడు నీరు పొలాల్లోకి వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు తెలిపారు. నల్లమడ వాగు కరకట్ట బలహీనంగా ఉన్నచోట బలోపేతంకు చర్యలు తీసుకోవాలని ఆయన డ్రైనేజీ శాఖ అధికారులకు సూచించారు. నల్లమడ వాగులోని వరదనీరు జిల్లెలమూడి గ్రామానికి చేసినందున ఆ ప్రవాహాన్ని డ్రోన్ల ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నీటి ఉధృతి ఎక్కువైతే జిల్లెలమూడి గ్రామం ముంపుకి గురవుతుందని, గ్రామస్తులందరూ ముందస్తు చర్యలతో పునరావస కేంద్రంకు వెళ్లాలని ఆయన తెలిపారు. జిల్లెలమూడి గ్రామం వైపు నల్లమడ వాగు కరకట్టకు 4 లాకులు ఉన్నాయని, ప్రస్తుతం అవి శిథిలావస్థలో ఉన్నవని అందువల్ల వరద నీరు జిల్లెలమూడి గ్రామంలోకి వస్తుందని వాటిని వెంటనే పునరుద్దించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను కోరారు. 4 లాకులను పునరుద్ధరించుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని,అత్యవసరమైన పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ డ్రైనేజీ శాఖ అధికారులకు సూచించారు. జిల్లెలమూడి గ్రామంలో శ్రీ విశ్వ జనని పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రమును ఆయన పరిశీలించారు.మూలపాలెం గ్రామపంచాయతీ వద్ద ప్రవహిస్తున్న నల్లమడ వాగు మరియు పంట కాలువ ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించి, నల్లమడ వాగు ప్రవాహం వలన గ్రామానికి ఏమైనా సమస్య ఏర్పడుతుందా అని గ్రామస్తులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత నీటి ప్రవాహంతో గ్రామానికి ఎటువంటి ప్రమాదం లేదని,నల్లమడ వాగు, ఇరిగేషన్ కాలువ నుండి వచ్చే వరద నీటి ప్రవాహం వలన పొలాలు నీట మునిగాయని గ్రామస్తులు కలెక్టర్ కు వివరించారు. వరద ప్రవాహం తగ్గిన తర్వాత పంట నష్టాలను అంచనా వేసి పరిహారంకు చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్తులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మండల ప్రత్యేక మరియు బీసీ సంక్షేమ శాఖ అధికారి శివ లీల, బాపట్ల డ్రైనేజీ డి.ఈ ధనలక్ష్మి, బాపట్ల తహసిల్దార్ సలీమా, బాపట్ల ఇరిగేషన్ శాఖ అధికారులు, బాపట్ల ఎంపీడీవో మరియు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధక శాఖలో చేతిలో చిక్కిన అటవీ తిమింగలం....

- 1 లక్ష 25 వేల రూపాయిలు లంచంతో అడ్డంగా బుక్కైన రమణారావు
- కాంట్రాక్ట్ పనిలో 25 శాతం లంచంగా డిమాండ్ చేశాడంటున్న బాధితుడు కర్రి కర్రి వీర లంకయ్య






రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 30 : జిల్లా లోని రేపల్లె రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ రమణారావు 1 లక్ష 25 వేల రూపాయిలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడని గుంటూరు రేంజ్ అధికారులు ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్ తెలిపారు. స్థానిక జిల్లా అటవీశాఖాధి వారి కార్యాలయములో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్ మాట్లాడుతూ రెపల్లే రేంజ్ ఆఫీసర్ వి.వి రమణారావు స్థానిక మండలం ఆదర్శనగర్ వద్దగల నగరవనంలో వుడెన్ నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ కర్రి వీరలంకయ్య అలియాస్ బుజ్జి కు బిల్లులు చెల్లించాలంటే 1,25,000 రూపాయలు లంచం డిమాండ్ చేచేసినట్లు ఏసిబి కి ఫిర్యాదు చేశారని, ఎసిబి డి.జి.పి అతుల్ సింగ్ ఆదేశాల మేరకు గుంటూరు రేంజ్ అధికారులు, ఇన్ స్పెక్టర్ లు, సిబ్బంది తో నగరవనంలోని కార్యాలయంలో కాంట్రాక్టర్ నుండి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి వి రమణారావు 1 లక్ష 25 వేల







రూపాయిలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు. అనంతరం ఫిర్యాది కాంట్రాక్టర్ కర్రి వీరలంకయ్య మాట్లాడుతూ బాపట్ల మండలం ఆదర్శనగర్ లోని నగరవనంలో పార్కు, చెరువులు, క్యాంటిన్ లను నిర్మించిన బిల్లుల తాలుకు మొత్తం 2 కోట్ల రూపాయల పనులు చేశానని, గతంలో ఒక కోటి నలభై లక్షల రూపాయలు బిల్లులు ప్రభుత్వం నుంచి వచ్చాయని, మిగిలిన డబ్బులు రాలేదని తెలిపారు. డెక్ నిర్మాణం తాలూకు 5,90,000 రూపాయల బిల్లు వచ్చిందని, పాస్ చేయాలంటే 1 లక్ష 25 వేల రూపాయలు లంచం అడిగితే ఇవ్వలేనని, ఏసిబి కి ఫిర్యాదు చేశానని, గురువారం ఆదర్శనగర్ లో గల నగరవనం కార్యాలయము వద్ద రేంజ్ ఆఫీసర్ రమణారావు 1 లక్ష 25 వేల రూపాయిలు లంచం తీసుకుంటు ఒడగా ఎసిబి కి రెడ్ హ్యాండ్డేడ్ గా పట్టుబడ్డారని బుజ్జి తెలిపారు.

# పనిలోకి వెళ్ళని మత్స్యకారులకు రూ.1000 నుండి రూ.3000 వరకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం (రేపల్లె) అక్టోబర్ 30 : పెనుమూడి పుష్కర్ ఘాట్ వద్ద కృష్ణా నది వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గురువారం, రేపల్లె మండలం పెనుమూడి పుష్కర ఘాట్ వద్ద కృష్ణానది వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలో అధిక వర్షపాతం నమోదైనదని ఆయన తెలిపారు. ఎగువ నుండి వస్తున్న వరద నీటిని దిగువ ప్రాంతాలకు వదులుతున్న నేపథ్యంలో కృష్ణానదిలో వరద ప్రవాహం ఎక్కువైందని ఆయన తెలిపారు. దీని కారణంగా ప్రకాశం బ్యారేజీ నుండి నీటిని వదులుతున్నారని, ప్రస్తుతం కృష్ణానదిలో 5 లక్షల 67 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుందని ఆయన తెలిపారు. ఈ వరద నీరు రాత్రికి ఇంకా పెరిగే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం రెండవ ప్రమాద హెచ్చరిక అమలులో ఉందని ఆయన తెలిపారు. మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దని, వెళ్లిన వారు వెనక్కి రావాలని ఆయన తెలిపారు. పెనుమూడి పుష్కర ఘాటుకు ఆనుకుని ఉన్న పల్లెపాలెంలోని ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లే మత్స్యకారులకు 50 కేజీల బియ్యం అందజేస్తారని ఆయన తెలిపారు. పనిలోకి వెళ్ళని మత్స్యకారులకు 1000 నుండి 3000 వరకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేస్తారని ఆయన తెలిపారు. ఈరోజు రేపు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎవరికైనా ఆరోగ్యం సరిగా లేకపోతే పీహెచ్సీ సెంటర్లకు వెళ్లాలని ఆయన సూచించారు. తుఫాను ప్రభావం కారణంగా దెబ్బతిన్న విద్యుత్తు సరఫరాను పునర్దించడమైనదని ఆయన తెలిపారు. వరద కారణంగా బాపట్ల జిల్లాలో ఒక్క ప్రాణం నష్టం కూడా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కృష్ణా నదిలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉండనున్నందున, ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి, తాసిల్దార్ల సూచనలతో ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, తాసిల్దార్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజర్వ్ కన్జర్వేటర్ నాగేశ్వర నాయక్, పోలీస్ సిబ్బంది, ఎన్టీఆర్ ఎఫ్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# సెంటు భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారాన్ని అందిస్తాం



రాయల్ జర్నలిజం పర్చూరు,అక్టోబర్ 30 సమగ్ర ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ, అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారానే మొంథా తుపాను భారీ నష్టాన్ని తగ్గించగలిగినట్లు జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలైన పర్చూరు, కారంచేడు మండలాలలో విస్తృతంగా జిల్లా ఇంచార్జి మంత్రి, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కలిసి గురువారం పర్యటించారు. వాడరేవు-పిడుగురాళ్ల మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారిని అడ్డంగా తవ్వించిన పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామం వద్ద పరిశీలించారు. జాతీయ రహదారిని తవ్వించిన ప్రాంతంలోనే గతంలో చిన్న వాగును మూత వేయడం ద్వారానే పర్చూరు మండలాన్ని వరద నీరు చుట్టుముట్టిందని గ్రామస్తులు మంత్రుల దృష్టికి తెచ్చారు. తక్షణమే జాతీయ రహదారి నిర్మిస్తున్న సదరు గుత్తేదారుడు దిగ్విజయ్ సింగ్ తో మాట్లాడారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్య పునరావృతం గాకుండా రహదారి నిర్మించాలని సూచించారు. కారణాలు చెప్పడం మాని గతంలో ఇదే ప్రాంతంలో వాగు వెళ్తుంటే కల్వర్టు ఎందుకు నిర్మించలేదని గుత్తేదారని ప్రశ్నించారు. ప్రజా ప్రయోజనమే ముఖ్యం, సమస్యలు రాకుండా సమగ్ర ప్రణాళికతో నిర్మించాలని సూచించారు. జాతీయ రహదారిపై నిర్మిస్తున్న టోల్ గేట్ వద్ద పర్చూరు వాగు గండి పడిన ప్రాంతాన్ని మంత్రులు పరిశీలించారు. కప్పల వాగు(మొండి వాగు) ఉధృతికి జాతీయ రహదారి అయిదు మీటర్లకు పైగా కోతకు గురైన ప్రాంతాలు, పర్చూరు మండలంలో వరద నీట మునిగిన పొలాలు, కారంచేడు మండలంలో నీట మునిగిన పొలాలను మంత్రులు పరిశీలించారు. కారంచేడు మండలం కుంకులమర్రు గ్రామంలో కొమ్మమూరు కెనాల్ కాల్వ గండ్లు పడిన ప్రాంతం, పర్చూరు వాగు, కొమ్మమూరు కెనాల్ ఉధృతికి ప్రమాదకరంగా ఒకే చోట కలిసి ప్రవహిస్తున్న ప్రాంతాలను మంత్రులు పరిశీలించారు. సెంటు భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారాన్ని ఇప్పిస్తామని జిల్లా ఇంచార్జి మంత్రి పార్థసారథి తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం అంచనాలను వేయాలని అధికారులకు సూచించామన్నారు. రైతుల నష్టాన్ని పూడ్చలేం, నష్టపోయిన ప్రతి రైతులు ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. తుపాను బీభత్సంతో పొగాకు రైతులు మరింత నష్టపోయారన్నారు. పరిపాలనపై ఎంతో అనుభవం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్ టి జి ఎస్ వేదికగా మంత్రి నారా లోకేష్ బాబు, పంచాయతీలపై ఎంతో పట్టు ఉన్న ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ సారథ్యం, జిల్లా అధికారుల సమగ్ర ప్రణాళికలతో ఒక్క ప్రాణ నష్టం జరగలేదన్నారు. జిల్లా అధికారులు సమన్వయం, నిరంతరం పర్యవేక్షించడంతోనే నష్టాన్ని భారీగా తగ్గించగలిగామన్నారు. 5వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న పర్చూరు వాగులో 11వేల క్యూసెక్కుల నీరు ప్రవహించడంతో సుమారుగా పదివేల ఎకరాలు నీట మునిగాయన్నారు. తుపాను బీభత్సంతో ఎగువ నుంచి వరదనీరు పర్చూరుకు చేరడంతో జాతీయ రహదారిని పది మీటర్ల మేర తొలగించామన్నారు. రైతులకు మేలు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మిగిలిపోయిన పొగాకు కొనుగోలు చేయడానికి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు.వ్యవసాయ రంగానికి అపార నష్టం జరిగిందని, తక్షణమే సర్వే పూర్తి చేసి నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకున్నట్లు వర్ణించారు. బాపట్ల జిల్లాలో రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందన్నారు. ఎగువన పడిన వర్షం నీటితో వాగులన్ని పొంగి పొర్లు తున్నాయన్నారు.





పర్చూరు, బాపట్ల నియోజకవర్గాల మీదుగా వరద నీరు సముద్రంలోకి చేరుతున్నాయని వివరించారు. పర్చూరు నియోజకవర్గంలోని వేల ఎకరాల పొలాలన్ని నీట మునిగాయని మంత్రి చెప్పారు. సమస్యలన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, రైతులకు పరిహార అందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యాశాఖకు రాష్ట్రమంతా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. స్తంభాలు కూలిపోవడం, విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలలో గురువారం ఉదయానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామన్నారు.వాడరేవు-పిడుగురాళ్ల జాతీయ రహదారిని క్షేత్రస్థాయిలో సక్రమంగా పరిశీలించకపోవడం, అంచనాలు సరిగా వేయకుండా నిర్మించడంతోనే పర్చూరు మండలానికి వరద నీరు చుట్టుముట్టిందని ఏలూరి సాంబశివరావు అన్నారు. పర్చూరులో 30 వాగులు ఉండగా అన్ని పొంగిపొర్లుతున్నాయన్నారు. పర్చూరులో పలు కాల్వలు, వాగులకు గండ్లు పడి అపార నష్టం వాటిల్లిందన్నారు. వీటి మరమ్మతులకు గతంలోనే రూ.78 కోట్లతో అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. నష్టం అంచనాలు త్వరగా వేయాలని, సర్వే త్వరగా చేపట్టాలని అధికారులను కోరినట్లు తెలిపారు.మంత్రుల వెంట ఆర్డిఓ పి గ్లోరియా, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఉప కలెక్టర్ లవన్న, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడమే ముఖ్య ఉద్దేశం: ఎస్పీ ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 30 : ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడం, పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రజలకు వివరించడమే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా అక్టోబర్ 30 గురువారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధినిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, వాటి పనితీరు, సాంకేతిక సాధనాలను గురించి, వేలిముద్రలు సేకరించే పరికరాలు వాటి ఉపయోగాల గురించి ఎస్పీ స్వయంగా విద్యార్థులకు వివరించారు. "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని వీక్షించడానికి బాపట్ల జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ అధికారులు విఐపీ బందోబస్తుల్లో, ప్రధానమైన కార్యాలయాల్లో తనిఖీకి ఉపయోగించే పరికరాలు, పోలీసులు సంభాషించుకోవడానికి ఉపయోగించే మ్యాన్ ప్యాక్ సెట్ల గురించి, నేర పరిశోధనలో ఉపయోగించే పోలీస్ జాగిలాల బృందాల గురించి, పోలీస్ కంట్రోల్ రూమ్‌లో ఉండే బాడీ వోర్న్ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్.హెచ్.ఎమ్.ఎస్) కెమెరాల గురించి, డ్రోన్ కెమెరాలు, డ్రోన్‌ల గురించి, శక్తి బృందాల పనితీరు, సైబర్ నేరాల గురించి, వన్ స్టాప్ సెంటర్ పనితీరు, పోలీస్ అధికారుల ర్యాంకులు వారు నిర్వహించే విధుల గురించి, సమాజంలో పోలీస్ పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ



దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ సంస్మరణ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో అక్టోబర్ 21న స్మృతి పరేడ్ నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 21న నిర్వహించిన స్మృతి పరేడ్, పోలీస్ అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం, వారిని గౌరవించి సన్మానించడం, పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలీస్ కుటుంబాల పిల్లలకు, పోలీస్ సిబ్బందికి కూడా వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. వీటితో పాటు మారథాన్, వాక్‌థాన్ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మెడికల్ క్యాంప్ నిర్వహించామని తెలిపారు. అక్టోబర్ 31న శుక్రవారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పోలీస్ అమరవీరుల కుటుంబాలను, జిల్లా ప్రజలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడం, యువతను భాగస్వామ్యం చేసి చట్టాలపై, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ శాఖ నిర్వహించే విధులు ఏ విధంగా ఉంటాయి, పోలీస్ శాఖలోని వివిధ విభాగాల పనితీరు, ముఖ్యమైన వీఐపీ బందోబస్తుల్లో పోలీస్ శాఖ నిర్వహించే విధులు, మహిళలకు సేవలు అందించేందుకు శక్తి బృందాలు నిర్వహించే విధులు, సాంకేతిక విభాగం పనితీరు, డ్రోన్ల వినియోగం, సీసీ కెమెరాల ఉపయోగాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్.హెచ్.ఎమ్.ఎస్) కెమెరాలు ఏ విధంగా పనిచేస్తాయి, వాటిని ఉపయోగించి ఇంటిలోకి ప్రవేశించిన వారిని ఎలా పట్టుకుంటారు వంటి విషయాల గురించి విద్యార్థులకు అవగాహన



కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్‌బీ సీఐ జి. నారాయణ, ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ అహ్మద్ జానీ, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు, ఇంకొల్లు సీఐ రమణయ్య, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# 28వ రోజుకు చేరుకున్న బిక్షలు

**కామవరపుకోట (అక్టోబర్ 30) :**

కామవరపు కోట శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న భిక్షా కార్యక్రమాలు గురువారం నాటికి 28వ రోజుకు చేరుకున్నాయి. 28వ రోజు బిక్షలను కామవరపుకోట మండలం మాజీ ఎంపీపీ శ్రీ మద్ది పోటీ సుబ్బలక్ష్మి నాగేశ్వరరావు దంపతులు మరియు కరివేపాకు శ్రీను గురు స్వాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దంపతులు



స్వాములు వడ్డన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డన చేశారు. ఈ సందర్భంగా మద్ది పోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మాల ధారణ చేసిన స్వాములకు భిక్షులను ఏర్పాటు చేయటం పూర్వజన్మ సుకృతం అన్నారు. గతంలో మాల ధారణ చేసిన స్వాములు బిక్షలకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారని, కావున అప్పట్లో మాల ధారణ చేసిన స్వాములు సంఖ్య తక్కువగా ఉండేదని గుర్తు చేశారు. కానీ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో బిక్షలను ఏర్పాటు చేసిన( 9వ వార్షికోత్సవం ) నాటి నుండి ప్రతి ఏటా కామవరపుకోట పరిసర ప్రాంతాల్లో మాల ధారణ చేసిన స్వాముల సంఖ్య పెరుగుతుందన్నారు. దీనికి కారకులైన అన్నదాన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి అన్నదాన కమిటీలో తాను కూడా సభ్యుడు అయినందుకు సంతోషకరంగా ఉందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కరివేపాకు శ్రీను గురు స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పోలీసులకు ప్రజల సహకారం అవసరం బెటాలియన్ అదనపు దళాధిపతి అంజయ్య

## అసువులు బాసిన అమర పోలీసులకు 15వ పోలీసు బెటాలియన్ లో ఘనంగా నివాళులు



**సత్తుపల్లి**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలో బెటాలియన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం. ఆయుధాల గురించి విద్యార్థులకు అవగాహన. నేరాల నియంత్రణలో, శాంతి భద్రతల పరిరక్షణలో,సంఘవిద్రో శక్తుల ఆట కట్టించడంలో, తమ రక్తాన్ని చిందించి, ప్రాణాలను ప్రాణంగా పెట్టి అసువులు బాసిన అమర పోలీసులకు గురువారం గంగారం 15వ పోలీసు బెటాలియన్ లో ఘనంగా నివాళులు అర్పించారు. బెటాలియన్ అదనపుదళాధిపతి అంజయ్య అధ్యక్షతన జరిగిన " ఓపెన్ హౌస్ "కార్యక్రమంలో సహాయ దళాధిపతులు శ్రీధర్ రాజా, రంగారెడ్డి, ఇతర పోలీసు అధికారులు, విశ్వశాంతి విద్యాలయం, డిఏవి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. భారత్– చైనా సరిహద్దుల్లో 16 వేల అడుగుల ఎత్తులో మంచు పర్వతాల మధ్య హాట్ స్పిన్ ప్రాంతంలో భారత భూభాగం ఆక్రమణకు వచ్చిన చైనా సైనికులతో పోరాడి 1959 అక్టోబర్ 21న అసువులు బాసిన మన అమర పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించారు.అదనపు దళాధిపతి అంజయ్య మాట్లాడుతూ.... పగలనకా, రాత్రనకా ఎండనక ,వాననక , అలసటను లెక్కచేయక పోలీసులుచేస్తున్న కృషి ప్రశంసనీయమని అభినందించారు. సహాయ దళాధిపతులు శ్రీధర్ రాజా ,రంగారెడ్డి మాట్లాడుతూ.... దేశంలో శాంతి భద్రతలు ప్రతిష్టంగా ఉంటేనే దేశాభివృద్ధి, ఆర్థిక అభివృద్ధి సాధ్యమన్నారు. ఇంతటి ఘన కీర్తి కలిగిన పోలీస్ శాఖకు అండగా నిలవాల్సిన బాధ్యత దేశంలో ప్రతి పౌరునిపై ఉందని అభిప్రాయపడ్డారు.విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఎవరికి ఏ ఆపద వచ్చినా , న్యాయం జరగాలన్న, రక్షణ కావాలన్నా మనం మొదటగా ఆశ్రయించేపోలీసులకు సహకరించాలని కోరారు. ఉగ్రవాదం అరికట్టడం లో , శాంతి భద్రతలు



కాపాడటంలో, టెర్రరిజం మట్టు పెట్టడంలో తెలంగాణ పోలీస్ దేశానికి ఆదర్శం కావడం మన గర్వ కారణం అన్నారు.అనంతరం జరిగిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసు ఉపయోగించే వివిధ రకాల తుపాకులు వాటి తయారీ, వాటి పనితీరు గురించి విద్యార్థులకు వివరించారు.

# గండుగులపల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం




**దమ్మపేట(అక్టోబర్ 30):**

దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంను గురువారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంకు ప్రజలు భారీగా హాజరయ్యి, ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే సులభంగా నయం చేయించుకోవచ్చు అని. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి శిబిరాలు అత్యంత అవసరం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి అన్నారు. ఈ శిబిరం నిర్వహించడంలో బసవతారకం ఆసుపత్రి వైద్యులు సేవా ధృక్పథంతో ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ శిబిరంలో స్తన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి రోగాలకు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు అత్యాధునిక పరికరాలతో ఉచితంగా నిర్వహించారు. వైద్య నిపుణులు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య అవగాహన కల్పిస్తూ, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయవద్దు అన్నారు. ప్రతి సంవత్సరం కనీసం ఒకసారి స్క్రీనింగ్ చేయించుకోవాలి అని సూచించారు. గండుగులపల్లి గ్రామానికి మాత్రమే కాకుండా సమీపంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలివచ్చి వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ఆదినారాయణ వైద్య బృందాన్ని అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను ప్రతి మండల కేంద్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి మూలం. బసవతారకం ఆసుపత్రి సేవలు గ్రామీణ ప్రాంతాలకు చేరుకొని సేవలందించడం నిజంగా ప్రశంసనీయం అని పేర్కొన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మహిళా సంఘాల సభ్యులు, యువకులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు తరచుగా జరగాలి. మాకు నగరాలకు వెళ్ళి పరీక్షలు చేయించుకునే ఆర్థిక స్థోమత, అవగాహన ఉండదు. గురువారం చేసిన పరీక్షలతో తమ ఆరోగ్యం పై అనుమానాలు తీరాయి అన్నారు.

# ఫుట్ బాల్ కోచ్ సిరాజుద్దీన్ కి పదవి విరమణ శుభాకాంక్షలు







**ఏలూరు**

స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం లో(ఫుట్‌బాల్ కోచ్,ఎక్స్-డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ %ఙ% స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్,సాప్ ) ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (సాప్) లో 33 సంవత్సరాలు,అలాగే డి ఎస్ ఏ వెస్ట్ గోదావరిలో 3 సంవత్సరాలు కలిపి 36 సంవత్సరాల అద్భుతమైన సేవా ప్రస్థానం పూర్తి చేసి శుక్రవారం నాడు పదవీవిరమణ పొందుతున్నారు.మీ క్రీడా ప్రస్థానం కేవలం ఉద్యోగంమె కాదు,అది ప్రేరణ,క్రమశిక్షణ ,క్రీడా ఆత్మను సజీవంగా ఉంచిన ప్రయాణం.మీ ప్రతి క్షణం క్రీడాకారుల అభివృద్ధికి,సాప్ సంస్థ ఎదుగుదలకు అంకితమైంది.ఈ సందర్భంలో ఏలూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ జి ఎస్ ఎస్ పవన్ కుమార్ మాట్లాడుతూ కోచ్ సిరాజుద్దీన్ వారి సేవా ప్రస్థానం గురించి వివరించారు.ప్రప్రదంగా 1993 లో డి ఎస్ ఏ వెస్ట్ గోదావరి,ఏలూరు లో ఫుట్‌బాల్ కోచ్‌గా నియమితులై 2000 వరకు సేవలను అందించారని,2000న డి.ఎస్.ఏ గుంటూరు కు బదిలీట్క విధులు నిర్వహించారు. 2016 లో డి ఎస్ ఏ కృష్ణా,విజయవాడ కు డి ఎస్ డి ఓ గా బదిలీట్క 2018 వరకు క్రీడా అభివృద్ధికి కృషి చేశారు.అదేవిధంగా2018 న సాప్ హెడ్ ఆఫీస్,విజయవాడ లో స్పోర్ట్స్ ఆఫీసర్ గాను ఈ నేపథ్యంలోనే 2021 న డి ఎస్ ఏ కృష్ణా,విజయవాడలో ఫుట్‌బాల్ కోచ్‌గా క్రీడాకారులకు మార్గదర్శకత్వం వహించారు.2021లో శాప్ హెడ్ ఆఫీస్ లో స్పోర్ట్స్ ఆఫీసర్‌గా 22 వరకు క్రీడా పరిపాలనలో తనకంటూ ప్రత్యేక ముద్రను వేసుకున్నారు.అనంతరం 2022 లో డి ఎస్ ఏ ఏలూరుకు బదిలీట్క ఫుట్‌బాల్ కోచ్‌గా గత 36 సంవత్సరాలు సుదీర్ఘంగా అందరి మన్ననలు పొంది,క్రీడా సేవలను నిర్విరా మంగా కొనసాగించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని జి ఎస్ ఎస్ పవన్ కుమార్ కొనియాడారు.సీనియర్ ప్లేయర్ గొంతిన రామకృష్ణ మాట్లాడుతూ శాప్ కోచిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి,శాప్ శిక్షకుల మరియు ఉద్యోగుల అనేక సమస్యలకు పరిష్కారం చూపి,సహచరులకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన సమర్థ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నా రన్నారు.వై.సూర్య ప్రసాద్ మాట్లాడుతూ సిరాజుద్దీన్ నిబద్ధత,నాయకత్వం, వినయం,క్రీడల పట్ల వారికున్న అపారమైన అభిమానం ప్రతీ ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయి అన్నారు.ఫుట్బాల్ క్రీడాకారులు సంతోష్,బాలు,శ్రావణ్ మాట్లాడుతూ రిటైర్ అవుతున్నా మీరు మాలోంచి వెళ్లిపోవడం కాదు,మీ పని పట్ల ఉన్న నిబద్ధత,ప్రేరణాత్మక మనసు,చిరునవ్వు మా ప్రతి మనసులో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది.మీకు మా హృదయపూర్వక కృతజ్ఞత అభినందనలు తెలిపారు,ఏ ఎస్ ఆర్ వాకర్స్ అధ్యక్షులు పత్తిపాటి నాగ విఘ్నేశ్వర రావు ఎం జి ఫ్ మాట్లాడుతూ ఫుట్బాల్ కోచ్ సిరాజుద్దీన్ వారి పదవీ విరమణ అనంతరం జీవితంలో ఆరోగ్యం, ఆనందం,సుఖశాంతుల తో చిరకాలం చిరునవ్వులతో నిండాలని,మీరు సాధించిన ప్రతి విజయము,మీ కృషికి ప్రతీక నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో శాప్ శిక్షకులు,జె ఏ సి ఉద్యోగస్తులు,సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారులు,ఏ ఎస్ ఆర్ స్టేడియం మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ,క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు.. మరో రెండ్రోజులే ఛాన్స్.. టెన్త్ టు పీజీ చదివిన వారికి ఛాన్స్

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇంటి నుంచే ఉద్యోగాలు చేసుకునే గొప్ప అవకాశం కల్పిస్తోంది. పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, డిప్లొమో, ఐటీఐ చేసిన వాళ్లంతా అర్హులే. కౌశలం సర్వే ద్వారా మీ వివరాలు నమోదు చేసుకోండి. మీ విద్యార్హతలకు తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, మంచి జీతంతో ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ఈ నెల 31 లోగా నమోదు చేసుకోండి!ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు తీపికబురు చెప్పింది. వర్క్ ఫ్రం హోమ్ (ఇంటి నుంచే ఉద్యోగం చేసుకునేలా) ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ ఉద్యోగాలకు పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, డిప్లొమో, ఐటీఐ వంటి కోర్సులు చేసిన అభ్యర్థులు అర్హులు. ఈ మేరకు ప్రభుత్వం కౌశలం సర్వేను ప్రారంభించిన సంగతి తెలిసిందే. మొదట్లో సచివాలయ సిబ్బంది ద్వారా ఈ సర్వే నిర్వహించిన ప్రభుత్వం, ఇప్పుడు అభ్యర్థులు సొంతంగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకునేలా కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లలో వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ కౌశలం సర్వే ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.కౌశలంలో నమోదు చేసుకునేందుకు ఈ నెల 31 వరకు ఛాన్స్ ఉంది.. అంటే మరో రెండు రోజులు మాత్రమే. మొత్తం 27.92 లక్షలమంది డేటా పంపించగా.. ధ్రువీకరించబడిన వారి సంఖ్య 17.16 లక్షలుగా ఉంది. ఇంకా పూర్తి చేయాల్సిన వారు 10.76 లక్షల వరకు ఉన్నారని చెబుతున్నారు. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరికి %వఖ్జ% తప్పనిసరి చేశారు. అక్టోబర్ 31లోగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. యువత విద్యార్హతలు, అదనపు అర్హతల వివరాలను అధికారులు సేకరించారు. ఈ సమాచారం ఆధారంగా యువతకు వారి సామర్థ్యాలకు తగ్గట్టుగా శిక్షణ ఇవ్వాలని యోచిస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా వారికి మంచి ఉద్యోగాలు లభించేలా చూడటమే ప్రధాన ఉద్దేశ్యం.

## ఈ తుఫాన్ సమయంలో జగన్ సీఎంగా ఉండుంటే.. వైసీపీ ఎమ్మెల్యే ఇంట్రెస్టింగ్ ట్వీట్



అమరావతి : మొంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌లో బీభత్సం సృష్టించింది, పలు జిల్లాల్లో వరదలు, పంట నష్టం సంభవించాయి. ప్రభుత్వం నిత్యావసరాలు, ఆర్థిక సాయం ప్రకటించినా, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మాత్రం గత ప్రభుత్వంతో పోల్చి ప్రస్తుత సాయం తక్కువగా ఉందని విమర్శించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన వారికి ప్రభుత్వం నిత్యావసరాలు పంపిణీ చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలను వర్షాలు, వరదలు ముంచెత్తాయి. రైతులు పంటనష్టపోయారు.. అక్కడక్కడా ప్రజలు ఆస్తి నష్టపోయారు. ఏపీ ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రాణనష్టాన్ని నివారించారు. అలాగే ఏపీ ప్రభుత్వం తుఫాన్ బాధితులకు నిత్యావసర వస్తువులు, కొంత ఆర్థిక సాయం కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మాత్రం ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో పోలిస్తే.. కూటమి ప్రభుత్వం సాయం తక్కువ చేస్తోందని ట్వీట్ చేశారు.ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఈ ట్వీట్ చేశారు. అందులో.. 'వరదల సమయంలో వైయస్ జగన్ గారు సీయంగా ఉంటే.. రూ.2,000-రూ.3,000 ం రేషన్ కిట్. ఇంటి నష్టం: రూ.10,000%-%రూ.1,20,000. పంట నష్టం: రూ.5,000-రూ.10,000/%ూఎతీవ%. మరణం: రూ.5,00,000. సహాయం ఇంటి తలుపువద్దకే. ఇప్పుడు బాబు గారు ఉన్నారు కాబట్టి.. ఒక్కరికి రూ.1,000.. కుటుంబానికి రూ.3,000.. నిత్యావసర సరుకులు' ఇస్తున్నారని చెప్పుకొచ్చారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వరదముంపులో ఉన్న మత్స్యకారులకు రూ.50 కిలోల చొప్పున బియ్యంతో పాటుగా నిత్యావసర వస్తువుల్ని ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించింది. అలాగే తుఫాన్ సమయంలో పునరావాస కేంద్రాలకు వచ్చిన కుటుంబాలకు 25 కిలోల బియ్య, నిత్యావసరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ నిత్యావసరాల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకునే బాధ్యతను అప్పగించారు. అలాగే పునరావాస కేంద్రాలకు వచ్చిన వారికి రూ.3వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకవేళ కుటుంబంలో ఒక వ్యక్తి ఉంటే రూ.1,000 ఇవ్వాలని నిర్ణయించారు. ప్రజలు పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ డబ్బుల్ని ఇవ్వాలనిజిల్లా కలెక్టర్లను ఆదేశిం చారు.'మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికీ, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన విధంగా అధికార యంత్రాంగం నిత్యావసరాలను సమకూర్చింది. బియ్యం 25 కేజీలు (మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు), కందిపప్పు కేజీ, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, పంచదార కేజీ చొప్పున అందిస్తారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలను అనుసరించి ఆ శాఖ అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు వీటిని చేర్చింది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతోపాటు ఇతర నిత్యావసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారు. నిత్యావసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహాయ చర్యలను, ఆహారం, నిత్యావసరాల పంపిణీని సమన్వయం చేస్తున్నారు' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.

## గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు దక్కని ఊరట.. పిల్ కొట్టేసిన హైకోర్టు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో భూముల సర్వేలో పంచాయతీ కార్యదర్శులను పక్కనపెట్టి ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగిస్తున్నారని హైకోర్టులో దాఖలైన పిల్‌ను కోర్టు కొట్టివేసింది. స్వామిత్వ పథకం కింద జరుగుతున్న ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శులను తొలగించలేదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ తీర్పుతో సర్వే ప్రక్రియపై నెలకొన్న అపోహలకు తెరపడింది.మొత్తం మీద భూ సర్వేకు సంబంధించి ఇంజినీరింగ్ అసిస్టెంట్ల అంశంపై హైకోర్టు క్లారిటీ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో భూముల సర్వే చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ భూముల సర్వేలో గ్రామ పంచాయతీ కార్యదర్శులను పక్కనపెట్టి.. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తున్నారని హైకోర్టులో పిల్ దాఖలైంది. పల్నాడు జిల్లా పసుమర్రుకు చెందిన జి.రవితేజ హైకోర్టులో ఈ పిల్ దాఖలు చేశారు. ఈ కొత్త విధానాల వల్ల పంచాయతీ కార్యదర్శులను సర్వే బాధ్యతల నుంచి తప్పిస్తున్నారని పిల్‌లో ప్రస్తావించారు. ఈ పిల్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌ల ధర్మాసనం విచారణ జరిపింది.బీ స్వామిత్వ పథకం కింద భూముల సర్వేలు జరుగుతున్నాయి. ఈ సర్వేల విషయంలో ఈ ఏడాది సెప్టెంబరు 24న సవరించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను (ఎస్‌ఓపీ) ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ మేరకు హైకోర్టు ధర్మాసనం రికార్డులను పరిశీలించింది. పంచాయతీ కార్యదర్శులను సర్వే బాధ్యతల నుంచి తొలగించినట్లు తమకు కనిపించలేదని ధర్మాసనం పేర్కొంది. పంచాయతీ కార్యదర్శులను పక్కన పెట్టలేదని రాష్ట్రప్రభుత్వం తరఫున అడిషనల్ ఏజీ హైకోర్టుకు క్లారిటీ ఇచ్చారు. వారిని తొలగించలేదని చెప్పడంతో.. ఈ వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుని పిల్‌ను కొట్టివేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. ఈ తీర్పుతో భూముల సర్వే ప్రక్రియలో పంచాయతీ కార్యదర్శుల పాత్రపై నెలకొన్న అపోహలకు తెరపడింది. ఈ తీర్పుతో పిల్ దాఖలు చేసిన వ్యక్తికి, గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు కూడా ఎదురు దెబ్బ తగిలింది.రాష్ట్రంలో స్వామిత్వ సర్వేలో భూముల సర్వే చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ సర్వే టీమ్‌లో పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్వేయర్, వీఆర్వో, ఇంజినీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్‌లు ఉన్నారు.. వీరు ఇళ్లు, ఖాళీస్థలాలకు కొలతలు వేయాల్సి ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో భూమల రీ సర్వే చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే జాయింట్ ఎల్‌పీఎంల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ క్రమంలోనే ఈ సర్వే చేపట్టారు. ఈ క్రమంలోనే ఈ ల్యాండ్ సర్వేలో గ్రామ పంచాయతీ కార్యదర్శులను పక్కనపెట్టి.. ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు పూర్తి బాధ్యతలు ఇస్తున్నారని హైకోర్టులో పిల్ దాఖలైంది.

## మీ ఫోన్‌కు ఈ మెసేజ్ వచ్చిందా.. బీ కేర్‌ఫుల్, అస్సలు ఓపెన్ చేయొద్దు



అమరావతి : ఏపీలో కొత్త రకం మోసం బయటపడింది. విశాఖపట్నంలో 'ఆర్‌టీవో చలాన్' పేరుతో వాట్సాప్ గ్రూపుల్లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు. ఈ ఫైల్స్ ఓపెన్ చేస్తే మీ ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉంది. మీ బ్యాంక్ అకౌంట్ల నుంచి డబ్బులు కూడా మాయం కావచ్చు. ఇలాంటి మెసేజ్‌లను నమ్మొద్దని, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయొద్దని హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఏపీలో కొత్త తరహా మెసేజ్ పేరుతో మోసం జరుగుతోంది. కొద్దిరోజులుగా విశాఖపట్నంలో వాట్సాప్ గ్రూపుల ద్వారా 'ఆర్‌టీవో చలాన్' పేరుతో ఏపీకే ఫైల్‌ను పంపి మోసం చేస్తున్నారు. వాహనదారులకు ఈ-చలాన్ జనరేట్ అయ్యిందని.. వెంటనే చెక్ చేసుకోకపోతే కోర్టులో ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందని బెదిరిస్తూ వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్‌లు వస్తున్నాయి. ఈ మెసేజ్‌లతో పాటు 'ఆర్‌టీవో చలాన్ ఏపీకే' (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజ్) అనే ఒక ఫైల్ కూడా వస్తోంది. ఈ ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని చలానా చెక్ చేసుకోమని సూచిస్తున్నారు. ఈ మెసేజ్‌లు 'ఫ్రమ్, ఆర్‌టీవో ఆఫీస్' అని వస్తున్నాయి.చలానా ఎక్కడ పడింది, ఎంత వేశారు అని తెలుసుకోవాలనే తొందరలో చాలామంది ఈ ఏపీకే ఫైల్‌ను ఓపెన్ చేస్తున్నారు. అలా ఓపెన్ చేస్తే ప్రమాదం. ఈ ఫైల్ మొబైల్‌లో కొన్ని పర్మిషన్లు అడుగుతుంది. జనాలు తెలియక అన్ని పర్మిషన్లు ఇస్తే.. వారి మొబైల్‌లో 'వాలంటీర్స్ గ్రూప్' అనే పేరుతో ఒక గ్రూప్ ఆటోమేటిక్‌గా క్రియేట్ అవుతుంది. ఆ గ్రూప్‌లో కూడా ఇదే అప్లికేషన్ వస్తుంది. అలాగే ఆ మొబైల్ నుంచి ఆ ఏపీకే ఫైల్‌ను ఇతరులకు పంపించకపోయినా, అది ఆటోమేటిక్‌గా ఫార్వర్డ్ అవుతుంది. ఇది సైబర్ నేరగాళ్లు చేసే మోసమని చెబుతున్నారు. ఇలాంటి మెసేజ్‌లు వస్తే వాటిని నమ్మవద్దని, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని సూచిస్తున్నారు. ఆర్‌టీవో చలాన్ పేరుతో వచ్చే వాట్సాప్ మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఖరీదైన, ఎక్కువ ఫీచర్స్‌తో ఉండే మొబైల్ అయితే మాల్వేర్‌ను అడ్డుకునే శక్తి ఉంటుంది.. సమస్య ఉండదు. లేదంటే ఆ ఫైల్ ఓపెన్ చేయగానే వాట్సాప్ హ్యాంగ్ అవుతోంది.. పనిచేయడం లేదు. మరికొందరికి ఫోన్‌లో బ్యాటరీ చాలా త్వరగా అయిపోతుంది. ఫుల్ ఛార్జింగ్ పెట్టినా అరగంటలోనే 20 శాతానికి పడిపోతుంది. ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు, వెంటనే సర్వీసింగ్ సెంటర్‌కు వెళ్లి మాల్వేర్‌ను తొలగించుకోవాలి. సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయించుకోవాల్సి వస్తుంది. ఈ ప్రక్రియలో ఫోన్‌లోని డేటా మొత్తం పోతుంది. సరైన పాస్‌వర్డ్‌లు లేకపోతే బ్యాంకు అకౌంట్‌లలోని డబ్బులు కూడా మాయమైపోయే ప్రమాదం ఉంది. అందుకే ఈ 'ఆర్టీవో ఈ-చలానా' పేరుతో వచ్చే మెసేజ్‌లను అస్సలు ఓపెన్ చేయవద్దని సూచిస్తున్నారు.


## అమ్మ కోసం పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన బాలుడు.. కారణం తెలిస్తే కన్నీళ్లు ఆగవు





అమరావతి : భర్త వేధింపులతో ఆత్మహత్యాయత్నం చేసుకుంది ఓ మహిళ. అయితే ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా.. భర్త వేధింపులకు గురిచేశాడు. ఇదంతా చూసిన బాలుడు.. తన తల్లికి తండ్రి వేధింపుల నుంచి ఉపశమనం కల్పించాలని అనుకున్నాడు. అనంతరం నేరుగా ఆసుపత్రి నుంచి పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. తన తండ్రిపై ఫిర్యాదు చేశాడు. బాలుడి ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు.. అతడి తండ్రిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇలాంటిది మళ్లీ జరగొద్దని వార్నింగ్ ఇచ్చారు. కాగా, ఈ సంఘటన అందరినీ కదిలించింది.పిల్లల కోసం ఎంత బాధనైనా ఓర్చుకుంటుంది తల్లి. వారి కోసం ఏ త్యాగానికైనా సిద్ధం అవుతుంది. చాలా మంది.. తమ కాపురంలో కలతలు ఉన్నా.. పిల్లల కోసం, వారి భవిష్యత్ ఏమైపోతుందో అనే ఆందోళనతో అన్ని భరిస్తూ ఉంటారు. ఓ మహిళకు ఇలాంటి కష్టమే వచ్చింది. అయితే చివరికి భరించే ఓపిక నశించి చావుకు సిద్ధపడింది. దీంతో తన అమ్మ కోసం ఓ బాలుడు పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కాడు. తన గాథను పోలీసులకు వివరించాడు. అతడి సమస్య విని.. పోలీసులు కూడా కంటతడి పెట్టినంత పనిచేశారు. నంద్యాల జిల్లాలో బుధవారం (అక్టోబర్ 29) ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాలలోని సాయిబాబనగర్‌కు చెందిన జయమ్మను ఆమె భర్త రాంభూపాల్ చాలా రోజులుగా వేధిస్తున్నాడు. ఇన్ని రోజులు భర్త పెట్టే బాధను భరించింది. అయితే ఇంకా ఆ బాధను భరించే ఓపిక ఆమెలో లేదు. దీంతో ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించింది. అయితే ఆమెను గమనించిన స్థానికులు.. హుటాహుటిన నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఆమె భర్త రాంభూపాల్ ఆసుపత్రికి చేరుకున్నాడు. అయితే ఆసుపత్రి మంచంపై చావుతో పోరాడుతున్న భార్యను.. మళ్లీ వేధింపులకు గురిచేశాడు. ఇదంతా చూసిన తన ఏడేళ్ల కుమారుడు తట్టుకోలేకపోయాడు. ఎలాగైనా దీని నుంచి తన తల్లికి విముక్తి కలిగించాలని.. ఆసుపత్రి నుంచి నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు.పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఏడేళ్ల బాలుడిని పోలీసులు విచారించారు. అతడి వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలుడు తండ్రి రాంభూపాల్‌పై ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించారు. రాంభూపాల్‌ను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మళ్లీ భార్యపై ఇలా వేధింపులకు పాల్పడొద్దని హెచ్చరించారు. అనంతరం బాలుడిని తల్లి వద్దకు చేర్చారు. ఈ ఘటన స్థానికుల హృదయాలను కదిలించింది.పిల్లలు తమ సమస్యలపై పోలీసులను ఆశ్రయించిన ఘటనలు ఇంతకుముందు కూడా జరిగాయి. బాపట్ల జిల్లా కర్లపాలెంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తొమ్మిదేళ్ల బాలుడు.. ఎస్సైకు తన తండ్రిపై ఫిర్యాదు చేశాడు. తన సమస్యను ధైర్యంగా ఎస్సైకు చెప్పుకున్నాడు. తన తల్లి బాధను చూడలేకపోతున్నానని.. అందుకే పోలీస్ స్టేషన్‌కు వచ్చానన్నాడు అన్నాడు. తన తండ్రిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈ చిన్నోడి ధైర్యానికి పోలీసులు కూడా ఫిదా అయ్యారు. దీనికి సంబంధించిన వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో కూడా వైరల్ అయింది. చైనాలో ఓ బాలుడు కూడా తండ్రి తన పాకెట్ మనీ తీసేసుకున్నాడంటూ ఓ చిన్నారి ఫిర్యాదు చేశాడు. చిన్నారి ఫిర్యాదు విని గాబరాగా అతడి ఇంటికెళ్లిన పోలీసులు అసలు విషయం తెలియడంతో ఆశ్చర్యపోయారు.

## హైదరాబాద్ నగరవాసులకు శుభవార్త.. కొత్తగా మరో 6 స్కైవాక్స్ నిర్మాణం, ఈ ఏరియాల్లోనే..!



హైదరాబాద్: హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు హెచ్‌ఎండీఏ కసరత్తు మ్మొదలుపెట్టింది. అఫ్జల్‌గంజ్, మదీన, బీహెచ్‌ఈఎల్ సహా ఆరు చోట్ల స్కైవాక్స్ రానున్నాయి. జేఎన్‌టీయూ వద్ద లూలూ మాల్, మెట్రో స్టేషన్లను కలిపేలా భారీ స్కైవాక్ కట్టనున్నారు. ఉప్పల్ తరహాలో ఈ స్కైవాక్స్ పాదచారులకు సౌకర్యంగా ఉంటాయన్నారు. పెరుగుతున్న పట్టణ ట్రాఫిక్, జంక్షన్ల రద్దీ దృష్ట్యా హైదరాబాద్ మహానగరంలో పాదచారుల భద్రత, సౌకర్యార్థం మరో ఆరు ప్రాంతాల్లో స్కైవాక్స్ నిర్మించేందుకు హెచ్‌ఎండీఏ కసరత్తు వేగవంతం చేసింది. నగరంలో మొత్తం 23 కీలక ప్రాంతాల్లో స్కైవాక్స్ అవసరమని హెచ్‌ఎండీఏ గతంలో గుర్తించగా.. ఈ ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. అందులో భాగంగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో ప్రాధాన్యతా క్రమంలో స్కైవాక్‌ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ముందుగా ఆరు ప్రాంతాలలో స్కైవాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వం హెచ్‌ఎండీఏను ఆదేశించింది. అఫ్జల్‌గంజ్, మదీన, లక్డీకాపూల్ పెట్రోల్‌బంక్, బీహెచ్‌ఈఎల్, జేఎన్‌టీయూ (కూకట్‌పల్లి), మియాపూర్ టీ జంక్షన్లలో ఇవి అందుబాటులోకి రానున్నాయి. హెచ్‌ఎండీఏ ఇప్పటికే ఉప్పల్ జంక్షన్ వద్ద అత్యాధునిక స్కైవాక్ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కైవాక్ పాదచారులు ట్రాఫిక్ రద్దీ లేకుండా సాఫీగా ఆయా ప్రాంతాలకు వెళ్లడానికి సులభతరం చేసింది. దీనితోపాటు మెహదీపట్నం వద్ద చేపట్టిన భారీ స్కైవాక్ నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. త్వరలో సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ వద్ద మరో స్కైవాక్ నిర్మాణం కూడా ప్రారంభం కానుంది. ప్రస్తుతం అత్యంత రద్దీగా ఉన్న ప్రాంతాల్లో కూకట్‌పల్లి జేఎన్‌టీయూ జంక్షన్ ఒకటి. ఇక్కడ ట్రాఫిక్ జామ్‌తో పాటు పాదచారుల రద్దీ విపరీతంగా పెరిగి, రోడ్డు దాటడం గగనంగా మారింది. పాదచారుల అడ్డగింత కూడా ట్రాఫిక్ జామ్‌కు ఒక కారణంగా మారుతున్న నేపథ్యంలో ఉప్పల్ తరహాలో ఇక్కడ కూడా భారీ స్కైవాక్ నిర్మించాలని హెచ్‌ఎండీఏ ప్రణాళిక సిద్ధం చేసింది.ఈ స్కైవాక్ జేఎన్‌టీయూ జంక్షన్, మెట్రో స్టేషన్, బస్‌స్టేషన్, ప్రముఖ లూలూ మాల్ వంటి కీలక ప్రాంతాలను అనుసంధానించే విధంగా రూపొందిం చనున్నారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌ను కేంద్రంగా చేసుకొని నిర్మించే ఈ స్కైవాక్‌ను ఒక 'స్పెషల్ హబ్'గా తీర్చిదిద్దాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇది మెట్రో స్టేషన్, లూలూ మాల్‌తో పాటు ప్రగతినగర్, నిజాంపేట్ మార్గాల వైపు వెళ్లే పాదచారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నిర్మాణం పూర్తయితే జేఎన్‌టీయూ క్యాంపస్ పరిసర ప్రాంతం పాదచారులకు విశ్రాంతి జంక్షన్‌గా మారనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.సికింద్రాబాద్‌లో కూడా రైల్వేస్టేషన్, మెట్రో స్టేషన్లు, బస్‌స్టాండ్‌లను అనుసంధానం చేస్తూ ఒక స్కైవాక్ నిర్మాణం కోసం హెచ్‌ఎండీఏ డిజైన్లను సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టులతో నగరంలో పాదచారుల భద్రత, రవాణా సౌలభ్యం మరింత మెరుగుపడనున్నాయి.


శుక్రవారం 31 - 10 - 2025

31 FRIDAY OCTOBER 20258

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

# మందుబాబులకు ఊరట:హైకోర్టు కీలక తీర్పు..!

హైదరాబాద్: మద్యం సేవించి వాహనం నడపడం నేరం. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల సేవించిన వ్యక్తికే కాకుండా తనతో పాటు ప్రయాణించే వారికి కూడా ప్రమాదమే. DonDrink And Drive”అంటూ పలుచోట్ల మనకు బోర్డులు కూడా కనిపిస్తుంటాయి. అంతేకాదు ప్రభుత్వాలు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ పై పలు చట్టాలు కూడా తీసుకొచ్చాయి. అయినపట్టికీ కొందరు వీటిని పెడిచెవిన పెట్టి తమకు తోచిందే చేసి మద్యం సేవించి వాహనం నడుపుతుంటారు. ఇలా ప్రమాదాల బారిన పడుతుంటారు. ప్రాణాలపైకి తెచ్చుకుంటుంటారు.మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనదారులను పోలీసులు తనిఖీ చేస్తుంటారు. ఇందులో భాగంగా బ్రీత్ అనలైజర్ టెస్టును నిర్వహిస్తుంటారు. ప్రభుత్వ సంస్థలు నిర్ణయించిన మోతాదు కంటే ఎక్కువగా సేవించినట్లయితే ఆ వాహనదారుడు





లేదా డ్రైవర్ పై కేసు నమోదు చేస్తుంటారు పోలీసులు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. తాజాగా మద్యం సేవించిన మందుబాబులపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆలోచింపజేస్తోంది.తెలంగాణ హైకోర్టు బ్రీత్ అనలైజర్ టెస్టు పై కీలక వ్యాఖ్యలు చేసింది.ఒక వ్యక్తిపై బ్రీత్ అనలైజర్ టెస్టు నిర్వహించి అతను మద్యం సేవించాడని నిర్ధారించడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. కేవలం బ్రీత్ అనలైజర్ టెస్టుతోనే ఫలానా వ్యక్తి మద్యం సేవించాడని కేసు నమోదు చేయడం సబబు కాదని వ్యాఖ్యానించింది. అది కేవలం ప్రాథమిక నిర్ధారణ కోసమే అని పేర్కొంది. ఆ తర్వాత యూరిన్ టెస్టు, బ్లడ్ టెస్టులు నిర్వహించి అక్కడ వచ్చిన ఫలితం ఆధారంగా వ్యక్తి మద్యం సేవించాడా లేదా అనేది నిర్ధారించాలని కోర్టు స్పష్టం చేసింది.ఇక అసలు విషయానికొస్తే.. ఖమ్మం జిల్లా మధిరకు చెందిన వెంకటి అనే వ్యక్తి మధిర టీజీఎస్ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే తాను మద్యం సేవించాడన్న కారణంగా అతన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం విధుల నుంచి డిస్మిస్ చేసింది. అంతేకాదు మద్యం సేవించి ఖమ్మం డిపో ఎదుట ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారంటూ ఆర్టీసీ యాజమాన్యం ఆరోపణలు చేసింది. దీనివల్ల టీజీఎస్ఆర్టీసీకి రూ.18,532 నష్టం వాటిల్లడంతో పాటు ఆర్టీసీ ప్రతిష్టను దెబ్బతీసిందని డిస్మిస్ ఆర్డర్‌లో పేర్కొంది. అంతేకాదు వెంకటికి బ్రీత్ అనలైజర్ టెస్టు నిర్వహించగా 329/100ml రీడింగ్ చూపించిందని వివరించింది.అందుకే అతనిపై క్రమశిక్షణాచర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఇది అన్యాయమంటూ వెంకటి హైకోర్టును న్యాయం కోరుతూ ఆశ్రయించాడు.వెంకటి వేసిన పిటిషన్‌ను స్వీకరించిన న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలోనే పిటిషన్‌ను విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు 2015 హైకోర్టు తీర్పును ఉటంకిస్తూ.. బ్లడ్ టెస్టు, యూరిన్ టెస్టులు చేయకుండా కేవలం బ్రీత్ అనలైజర్ టెస్టుతో ఒక వ్యక్తి మద్యం సేవించారని నిర్ధారించలేమని వ్యాఖ్యానించారు. డ్రైవర్‌గా పనిచేస్తున్న వెంకటిని కేవలం బ్రీత్ అనలైజర్ టెస్టు ద్వారా మద్యం సేవించాడని నిర్ధారిస్తూ ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయడం సబబు కాదని పేర్కొన్నారు. తదుపరి మెడికల్ ఎగ్జామినేషన్స్ కోసం మాత్రమే బ్రీత్ అనలైజర్ టెస్టును ప్రాథమికంగా తీసుకోవాలని సూచించారు.

## మంత్రి నారా లోకేష్ కి బిగ్ షాక్.. రూ.54 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు !



అమరావతి :మారుతున్న కాలానుగుణంగా డిజిటల్ యుగంలో ఇంటర్నెట్, మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వాడకం ఎంత పెరిగిందో.. అంతే స్థాయిలో సైబర్ క్రైమ్స్ కూడా విస్తరిస్తున్నాయి. హ్యాకింగ్, ఫిషింగ్, ఆన్‌లైన్ మోసాలు, రాన్సమ్‌వేర్ దాడులు సర్వసాధారణమైపోతున్నాయి. ఎప్పటికప్పుడు సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథాలో మోసాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.ఇక ఇప్పుడు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, అధికారులు పేర్లను ఉపయోగించి ప్రజలను మోసం చేసే కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్ల ద్వారా బెదిరింపులు, విరాళాల పేరుతో డబ్బులు సేకరణ, QR కోడ్ స్కామ్స్ వంటి మోసాలు పెరుగుతున్నాయి. అయితే ఈసారి సామాన్యులను కాకుండా ఏకంగా ఏపీ మంత్రి నారా లోకేష్ పేరుతో భారీ దోపిడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సీఐడీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, నిందితులు నారా లోకేష్ ఫోటోతో వాట్సాప్ అకౌంట్ సృష్టించారు. తర్వాత, ఒక వ్యాపారవేత్తను టార్గెట్ చేసి “ప్రత్యేక ప్రాజెక్టుల కోసం డబ్బు అవసరం ఉంది, తక్షణమే పంపించండి” అంటూ మంత్రి తరహాలో మెసేజ్‌లు పంపారు. నమ్మిన బాధితుడు అనుకున్న ఖాతాలో మొత్తం రూ.54 లక్షలు బదిలీ చేశారు. ఆ తర్వాత మోసపోయామని గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏపీ సీఐడీ ఈ కేసును స్వీకరించింది.సాంకేతిక ఆధారాలను పరిశీలించి ప్రధాన నిందితుడు రాజేష్ ను ముందుగా అదుపులోకి తీసుకున్నారు. రాజేష్ విచారణలో ఇచ్చిన వివరాల ఆధారంగా పోలీసులు హైదరాబాద్‌లో సాయి శ్రీనాథ్, సుమంత్ అనే ఇద్దరిని అరెస్టు చేశారు. నిందితులను కోర్టులో హాజరపరచగా.. మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ప్రస్తుతం వారిని చర్లపల్లి జైలుకు తరలించారు. సీఐడీ అధికారులు ఈ మోసం వెనుక ఇంకా పెద్ద గ్యాంగ్ ఉందని అనుమానిస్తున్నారు. బ్యాంక్ అకౌంట్ల ట్రాన్సాక్షన్లు, ఫోన్ రికార్డులు, %ఖా% అడ్రస్‌లు, డిజిటల్ పేమెంట్ ట్రైల్స్‌న్నీ సమగ్రంగా పరిశీలిస్తున్నారు.ఈ ఘటనపై సీఐడీ అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. ఏ మంత్రులు లేదా ప్రభుత్వ అధికారులు వ్యక్తిగతంగా వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా డబ్బులు అడగరని స్పష్టం చేశారు. ఇలాంటి సందేశాలు వస్తే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం.. 104 మంది మృతి, 250 మందికి గాయాలు !



ఇజ్రాయెల్ – హమాస్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మరోసారి బ్రేక్ అయ్యింది. ఈ ఒప్పందం అక్టోబర్ 10న అమల్లోకి వచ్చినప్పటికీ.. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ పాలస్తీనా మిలిటెంట్లు తమ సైనికుడిని చంపారన్న ఆరోపణలతో ఇజ్రాయెల్ తిరిగి గాజాపై బాంబుల వర్షం కురిపించింది. బుధవారం రాత్రి జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో కనీసం 104 మంది పౌరులు మరణించగా.. 250 మందికి పైగా గాయాలైనట్లు గాజా ఆరోగ్యశాఖ అధికారులు ప్రకటించారు.కాగా మరణించిన వారిలో మధ్య గాజాలోని బురీజ్ శరణార్థి శిబిరంలోని ఒక ఇంట్లో ఐదుగురు, గాజా నగరంలోని సబ్రా ప్రాంతంలో నలుగురు, ఖాన్ యూనిస్‌లో ఒక కారులో ఐదుగురు ఉన్నారు. ఈ దాడులు సురక్షిత ప్రాంతాలు, నివాసాలపై జరిగాయని హమాస్ ఆరోపించింది. మరణించిన పాలస్తీనియన్ల అంత్యక్రియల్లో గాజా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు పరస్పరం విమర్శలు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.పాలస్తీనా మిలిటెంట్లు తమ సైనికుడిని చంపిన తర్వాతే తాము దాడులు చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. మిలిటెంట్లు ఒప్పందంలో ఉన్న “ఎల్లో లైన్” (మోహరింపు సరిహద్దు) లోపల ఉన్న తమ బలగాలపై దాడి చేసి, కాల్పుల విరమణను స్పష్టంగా ఉల్లంఘించారని ఇజ్రాయెల్ సైనిక అధికారి తెలిపారు. “ఏ ఉల్లంఘన”కైనా గట్టిగా స్పందిస్తామని సైన్యం ఒక ప్రకటనలో హెచ్చరించింది.ఇజ్రాయెల్ సైనికుడిని చంపిన దాడికి తాము బాధ్యత వహించబోమని హమాస్ నిరాకరించింది. కాల్పుల విరమణకు తాము కట్టుబడి ఉన్నామని, కానీ ఇజ్రాయెల్ ఉద్దేశపూర్వకంగా పౌరులపై దాడులు చేస్తోందని ఆరోపించింది.ఇజ్రాయెల్ దాడులు జరుగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ ఒప్పందం “ప్రమాదంలో లేదు” అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇజ్రాయెల్ సైనికుడి మరణాన్ని ప్రస్తావిస్తూ.. ఒక ఇజ్రాయెల్ సైనికుడిని చంపారు. కాబట్టి ఇజ్రాయెల్‌లు తిరిగి దాడులు చేశారు. వారు అలా చేయాలి” అని ట్రంప్ వ్యాఖ్యానించారు. హమాస్ మధ్యప్రాచ్య శాంతిలో చిన్న భాగమని, మర్యాదగా ప్రవర్తించాలని ఆయన అన్నారు.

# బతికున్న భర్తకు ఫేక్ డెత్ సర్టిఫికెట్..

హైదరాబాద్: భర్త బతికుండగానే భార్య నకిలీ డెత్ సర్టిఫికెట్ సృష్టించి లక్షల్లో బీమా డబ్బులు కొట్టేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెంలో వెలుగు చూసింది. ఈ కేసులో భార్యాభర్తలతో సహా నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మోసంలో ఇంకా ఎవరున్నారు..? నకిలీ పత్రాలు ఎలా సృష్టించారు..? అనే దానిపై పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. జీవిత బీమా సొమ్మును అక్రమంగా కాజేయడానికి ఓ భార్య తన భర్త బతికి ఉండగానే.. అధికారుల కళ్లు గప్పి నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించిన విస్మయకరమైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకలో వెలుగు చూసింది. ఈ మోసానికి పాల్పడిన దంపతులతో సహా నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మోసం వివరాలను వెల్లడించారు. బూర్గంపాడు మండలం సారపాక భాస్కర్ నగర్‌కు చెందిన భూక్యా శ్రీరాములు అనే వ్యక్తి చనిపోయినట్లుగా.. నిందితులు ఒక నకిలీ మరణ ధ్రువపత్రాన్ని రూపొందించారు. ఆ పత్రాన్ని ఉపయోగించి, మోసపూరితంగా భద్రాచలం శాఖలోని ఎల్ఐసీ కార్యాలయం




నుంచి బీమా సొమ్ము కింద రూ. 10 లక్షలు అక్రమంగా డ్రా చేశారు. ఈ మొత్తాన్ని నిందితులంతా వాటాలుగా పంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో కుట్రకు పాల్పడిన శ్రీరాములు భార్య భూక్యా రాధ.. బతికి ఉండి కూడా చనిపోయినట్లు నటించిన భర్త భూక్యా శ్రీరాములు, అలాగే ఈ మోసానికి సహకరించిన భూక్యా లక్ష్మా, షేక్ యాకూబ్ పాషాలను భద్రాచలం పట్టణ సీఐ ఎం.నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు.ఈ అక్రమ లావాదేవీల వెనుక మరికొంత మంది నిందితులు, ముఖ్యంగా నకిలీ పత్రాలు సృష్టించడంలో కీలకపాత్ర పోషించిన రాయల దుర్గా రావుతో పాటు ఇతర వ్యక్తులు ఉన్నట్లు ఏఎస్పీ గుర్తించారు. వారి కోసం పోలీస్ బృందాలుగా విడిపోయి గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రజలను హెచ్చరించారు. చాలా మంది వ్యక్తులు ఇలా నకిలీ పత్రాలు సృష్టించి బీమా సంస్థలు లేదా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుదామని చూసి, చివరికి చట్టానికి దొరుకుతున్నారని తెలిపారు. ఇలాంటి మోసపూరిత చర్యల కారణంగా డబ్బులు సంపాదించడం అటుంచి, చివరకు వారి జీవితాలనే నాశనం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు .ప్రజలు ఇటువంటి అక్రమాలకు పాల్పడకుండా, చట్టబద్ధంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కేసు దర్యాప్తులో నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని ఏ విధంగా సృష్టించారు? ఎల్ఐసీ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? అనే కోణంలో పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు.

# కార్తీక పౌర్ణమి వేళ అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్.. ప్రత్యేక బస్సులు

హైదరాబాద్:కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలం వెళ్లే భక్తుల కోసం టీజీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి నేరుగా రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ప్రకటించింది. దిల్‌షుక్‌నగర్ నుంచి అరుణాచలం గిరి ప్రదక్షిణ మార్గం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు వెల్లడించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని.. ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయం కూడా కల్పించడంతో ఈసారి భక్తులు మరింత సౌకర్యవంతంగా తమ ప్రయాణాన్ని పూర్తి చేయవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు.పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శివాలయాలను దర్శించుకునేవారు చాలా మంది ఉంటారు. దేశవ్యాప్తంగా శివాలయాలు భక్తుల రద్దీతో ఈ నెల రోజులు కిక్కిరిసిపోతూ ఉంటాయి. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి సమీపిస్తున్న తరుణంలో దేశవ్యాప్తంగా ఆలయాల్లో రద్దీ నెలకొంటోంది. ఇక తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన అరుణాచలం (తిరువణ్ణామలై)కు తెలుగు రాష్ట్రాల నుంచి నిత్యం చాలా మంది వెళ్తూ ఉంటారు. ఇక ప్రతీ పౌర్ణమికి అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం వెళ్లే భక్తులు చాలా మంది ఉంటారు. ప్రస్తుతం కార్తీక మాసం వేళ.. మరింత ఎక్కువమంది భక్తులు అరుణాచలం వెళ్తుంటారు.ఈ నేపథ్యంలోనే నవంబర్ 3వ తేదీన జరగనున్న కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా.. శివుడిని ఆరాధించేందుకు అత్యంత విశిష్టమైన రోజు అని అంతా భావిస్తారు. ఈ క్రమంలోనే అరుణాచలంకు భక్తుల రద్దీ పెరగనుంది. ఇది దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. అయితే హైదరాబాద్ నుంచి అరుణాచలంకు నేరుగా చేరుకోవడానికి సరైన రవాణా వ్యవస్థ లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని.. భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని కీలక నిర్ణయం తీసుకుంది.కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల రాకపోకల కోసం హైదరాబాద్‌లోని దిల్‌షుక్‌నగర్ నుంచి అరుణాచలం గిరి ప్రదక్షిణ మార్గం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు తాజాగా టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. ఇప్పటికే ఈ స్పెషల్ సర్వీసులను ప్రారంభించినట్లు తెలిపిన ఆర్టీసీ అధికారులు.. భక్తుల రద్దీని బట్టి అవసరమైతే మరిన్ని అదనపు బస్సులను కూడా ప్రవేశపెట్టనున్నట్లు




వెల్లడించారు.ప్రతీ సంవత్సరం లక్షలాది మంది భక్తులు అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లే సమయంలో రద్దీ, వసతి సమస్యలు తీవ్రంగా ఉండేవని.. అయితే ఈసారి అధికారులు ముందస్తుగానే ఏర్పాట్లు ప్రారంభించడంతో భక్తులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా దిల్‌షుక్‌నగర్‌తో పాటు ఎల్బీ నగర్, వనస్థలిపురం ప్రాంతాల నుంచి అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక టిక్కెట్ కౌంటర్లు, ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం కూడా అందుబాటులోకి రానుంది.

# కొట్టుకుపోయిన హైదరాబాద్-శ్రీ శైలం హైవే.. రాకపోకలు పూర్తిగా బంద్

హైదరాబాద్: తీవ్ర తుపాను ‘మొంథా’ తెలుగు రాష్ట్రాల్లో బీభత్సం సృష్టిస్తోంది. నాగర్ కర్నూల్ జిల్లాలో హైదరాబాద్–శ్రీశైలం రహదారి కొట్టుకుపోవడంతో రాకపోకలు స్తంభించాయి. లింగాలగట్టు వద్ద కొండచరియలు విరిగిపడటంతో వాహనాలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడంతో శ్రీశైలం నుంచి ప్రయాణాలు నిలిపివేశారు. వందలాది మంది యాత్రికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.తీవ్ర తుపాను ‘మొంథా’ రెండు తెలుగు రాష్ట్రాలలో పెను విధ్వంసం సృష్టిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే భారీ ప్రభావం చూపిన ఈ తుపాను.. ప్రస్తుతం తెలంగాణలో కూడా తన తీవ్రతను కొనసాగిస్తూ జన జీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. మొంథా తుపాను ప్రభావంతో పలు జిల్లాలోని పాఠశాలలకు సైతం సెలవులు ప్రకటించారు. తుపాను కారణంగా కురిసిన ఏకధాటి భారీ వర్షాల ధాటికి హైదరాబాద్%–% శ్రీశైలం ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతింది. ముఖ్యంగా నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని లత్తీపూర్ గ్రామం సమీపంలో ఈ రహదారిలోని కొంత భాగం పూర్తిగా



కొట్టుకుపోయింది. దీంతో హైదరాబాద్ – శ్రీశైలం మధ్య రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.రోడ్డు కొట్టుకుపోవడంతో పాటు.. శ్రీశైలం నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజామున లింగాలగట్టు వద్ద భారీగా కొండచరియలు విరిగిపడి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. ఈ ఘటనతో శ్రీశైలం నుంచి తెలంగాణ వైపు బయలుదేరిన అనేక వాహనాలు అక్కడే చిక్కుకుపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని.. గంటల తరబడి శ్రమించి భారీ రాళ్లు, మట్టిని తొలగించి ట్రాఫిక్‌ను తాత్కాలికంగా క్లియర్ చేశారు. మరో వైపు, భారీ వర్షాల కారణంగా శ్రీశైలం నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లేందుకు ప్రధాన రహదారులు దెబ్బతినడం, రోడ్ క్లియరెన్స్ లేకపోవడం వంటి కారణాల వల్ల అటవీ శాఖ అధికారులు బుధవారం ఉదయం నుంచే ఈ మార్గంలో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. అప్పటికే శ్రీశైలం క్షేత్రంలో వసతి గదులు ఖాళీ చేసి తిరుగుముఖం పట్టిన వందలాది మంది యాత్రికులు, వారి వాహనాలతో టోల్‌గేట్ వద్ద బారులు తీరారు. దూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు నడవకపోవడంతో వందలాది మంది భక్తులు, ప్రయాణికులు శ్రీశైలం బస్టాండ్‌లోనే చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారుల పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు హైదరాబాద్ శ్రీశైలం మార్గంలో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 5th Namma Metro Train Launching Nov 1 to Cut Wait Time to 15 Minutes and Ease South Bengaluru Traffic

Bengaluru Metro commuters have something to look forward to this Kannada Rajyotsava. The Bangalore Metro Rail Corporation Limited (BMRCL) is all set to introduce the fifth train on the Yellow Line starting November 1, making travel faster and more convenient between RV Road and Bommasandra.5th Namma Metro Train Launching Nov 1 to Cut Wait Time to 15 Minutes and Ease South Bengaluru TrafficCurrently, the Yellow Line operates with four trains running at an interval of 19 minutes. With the addition of the fifth train, this gap will be reduced to 15 minutes, significantly improving service fre-



quency and reducing waiting time for passengers.According to BMRCL officials, the new train has passed all safety and technical checks and is ready for public service. The final phase of technical trials is nearing completion, and authorities have confirmed that operations will officially begin on November 1.The Yellow Line, connecting RV Road to Bommasandra, was inaugurated by Prime Minister Narendra Modi on August 10, 2025. Initially, the route started with only three trains that operated with a 25-minute interval. A fourth train was added on September 10, bringing the frequency down to 19 minutes.Now, with the fifth train joining the fleet, the line will operate at 15-minute intervals-providing smoother, faster, and more reliable connectivity to thousands of daily commuters across South Bengaluru.The launch comes as a timely gift for the city's residents during Karnataka Rajyotsava celebrations, marking the state's formation day. Commuters can expect shorter waiting times, improved efficiency, and a better overall travel experience on one of Bengaluru's busiest metro corridors.As the metro network continues to expand, this move reinforces BMRCL's commitment to enhancing public transport convenience and reducing road congestion across the city.

## Do You Remember 'Made In India' Singer Alisha Chinai? Her Recent Photo Will Leave You Shocked!



Back in the 1990s, Alisha Chinai ruled the Indian pop music scene with her unmistakable voice and trendsetting style. Her timeless anthem Made In India turned her into a national icon and a pioneer of the indie pop era.The singer, who gave fans unforgettable hits like Made In India, Lover Girl, and Dil De De Mujhko, recently caught everyone's attention by posting a new photo on Instagram. The picture quickly became the talk of social media, with many fans amazed at how different she looks now.Her post drew hundreds of responses, with several fans correctly identifying her while others expressed disbelief. On X (formerly Twitter), many users were surprised to learn it was the same pop sensation who once dominated music charts across India.Beyond her pop albums, Alisha Chinai's voice became a Bollywood staple through the 1990s and 2000s. She lent her vocals to chart-toppers like Ruk Ruk Ruk, Sexy Sexy Mujhe Log Bole, Pyaar Aaya, Kajra Re, Chot Dil Pe Lagi, Touch Me, and Tinka Tinka.Although she stepped away from the music scene years ago, her final song - Dil Tu Hee Bata from Krrish 3 (2013), sung with Zubeen Garg - remains a fan favourite.While Alisha Chinai has been away from the limelight for quite some time, her music continues to evoke nostalgia among fans who grew up in the golden era of Indian pop. Her recent picture may have surprised many, but her legacy as the Made In India girl remains untouchable.

## Droupadi Murmu Becomes First Indian President to Fly in Rafale from Key Operation Sindoor Base



President Droupadi Murmu made history as she took off from the Ambala Air Force Base in Haryana for a sortie in a Rafale fighter jet. The Ambala base holds immense significance for India's recent defense operations and strategic missions.Rafale jets from this base played a crucial role during Operation Sindoor, launched five months ago to avenge the Pahalgam terror attack. The operation showcased India's commitment to countering cross-border terrorism through precision strikes carried out by the Air Force.During the mission, Rafale aircraft had targeted terror camps across the border, sending out New Delhi's firm anti-terror message. The successful operation also demonstrated the advanced capabilities of India's newly inducted fighter jets.This marks President Murmu's second sortie in a fighter jet. As the Supreme Commander of India's Armed Forces, she earlier flew in a Sukhoi-30 MKI jet on April 8, 2023, from the Tezpur Air Force Station in Assam.That historic flight made her the third Indian President and the second woman head of state to experience a fighter jet sortie. Her participation reflects India's tradition of presidential engagement with the Armed Forces.Before Murmu, former Presidents APJ Abdul Kalam and Pratibha Patil had also flown in Sukhoi-30 MKI jets. Their flights took place at the Lohegaon Airbase near Pune, continuing a legacy of symbolic yet powerful gestures of military solidarity.Murmu's Rafale sortie continues this proud tradition, highlighting the close connection between the nation's top leadership and its defense establishment. It underlines the importance of understanding India's air defense readiness firsthand.This is the first time an Indian President has flown in a Rafale fighter jet, manufactured by the French aerospace company Dassault Aviation. The Rafales were formally inducted into the Indian Air Force's fleet in 2020.They form part of the elite 17 Squadron, known as the Golden Arrows, stationed at the Ambala Air Force Base. These aircraft are recognized for their superior speed, precision, and combat efficiency.President Murmu's flight in the Rafale not only symbolizes India's growing air power but also represents a milestone moment in the nation's defense history. It showcases the strength and modern capabilities of the Indian Air Force.

## NDA To Thwart Return of 'Jungle Raj' In Bihar: UP CM Yogi In Raghunathpur

Uttar Pradesh Chief Minister Yogi Adityanath on Wednesday asserted that the double-engine government in Bihar has "zero tolerance" for those who are indulging in anarchy and said the NDA allies would thwart any attempt to bring back 'jungle raj' in the state.Urging people to vote for the NDA for all-around development, the BJP leader said that people of Bihar do "not need forces like the RJD and Congress, which embrace criminals". Addressing an election rally at Raghunathpur in Bihar, Yogi said, "Forces are active to revive 'mafia raj' in Bihar, but nip them in the bud. All NDA allies have decided to thwart the



return of 'jungle raj' to Bihar. 'Double engine' government in Bihar has zero tolerance for those creating anarchy...It is working in that direction. For the rest, the bulldozer is there."He also said, "Do not allow forces, like the RJD, the Cong, which embrace criminals, to come to power in Bihar". "Forces like the Congress and the RJD are habitual of 'sajda' (prostration) before the tomb of Aurangzeb...Do not allow such forces which embrace criminals to come to power," he exhorted.Yogi alleged that the RJD is opposing the construction of a temple of Goddess Sita in Bihar and said that work is underway to connect Ayodhya Dham in UP to Sitamarhi at Rs 6,100 crore. Bihar's women are getting empowered through assistance from a double-engine government, which can only guarantee development and women's safety," he said.

# Trump-Xi Meeting Delivers Breakthroughs on Trade, Fentanyl, and Rare Earths



In a high-stakes meeting on the sidelines of the APEC summit in Gyeongju, South Korea, U.S. President Donald Trump and Chinese President Xi Jinping struck a series of significant agreements aimed at easing tensions between the world's two largest economies.One of the most significant outcomes was Trump's decision to slash tariffs on Chinese imports. The U.S. will immediately reduce tariffs on Chinese fentanyl from 20% to 10%, citing Xi's commitment to curbing the drug's flow into the U.S. In a broader move, overall tariffs on Chinese goods will drop from 57% to 47%, contingent on China's efforts to address the fentanyl issue.In a notable development, the two leaders agreed to enhance cooperation on rare earth minerals-critical components in electronics, defense systems, and green technologies. The U.S. will ease restrictions on certain Chinese rare earth exports, while China committed to ensuring stable supply chains and transparent pricing mechanisms.Trump announced plans to visit China in April, with Xi expected to make a reciprocal visit to the U.S. later in the year, potentially in Florida or Washington, D.C.While the leaders avoided discussion on Taiwan, they engaged deeply on the conflict in Ukraine. Trump emphasized a shared commitment to finding a resolution, stating, "Ukraine came up very strongly... we're both going to work together to see if we can get something."The meeting follows weeks of heightened rhetoric after a tense phone call in September, with both sides accusing each other of escalating hostilities. Thursday's dialogue, however, appears to have reset the tone, with Trump rating the meeting a "12 out of 10."

# From Cricket Captain to Cabinet Minister: Mohammad Azharuddin Set to Join Telangana Government on October 31

Former Indian cricket captain Mohammad Azharuddin is all set to add another milestone to his remarkable journey - this time in politics. The Congress leader will take oath as a Telangana Cabinet Minister on October 31, marking his formal entry into the state's governing team led by Chief Minister A. Revanth Reddy.For Azharuddin, who once led Team India to memorable victories on the cricket field, this appointment represents a new innings - one that blends sportsmanship, minority representation, and political responsibility.After retiring from cricket, Azharuddin's transition into public life has been closely watched. Once a Member of Parliament from Moradabad, his move to Telangana politics brought both attention and speculation. Though he was widely expected to contest from Jubilee Hills, the Congress leadership instead nominated him as an MLC under the Governor's quota - a move that initially left him disappointed.However, the party's decision to induct him into the cabinet is being seen as both a reward for loyalty and a strategic move to bolster minority representation ahead of the Jubilee Hills by-election.Party insiders reveal that the Congress high command had assured Azharuddin of a ministerial berth when the Jubilee Hills ticket went to Naveen Yadav, a BC candidate backed by Chief Minister Revanth Reddy. The decision aligns with the Congress's electoral strategy to balance caste and community representation while maintaining its minority outreach.The BRS had recently criticised the state government for not including any Muslim faces in the cabinet. With Azharuddin's inclusion, the Congress aims to silence critics and strengthen its minority connect across urban constituencies.Azharuddin is likely to be entrusted with the Minority Welfare and Sports portfolios - areas that resonate strongly with his background. His appointment not only carries symbolic weight but also adds credibility to the government's emphasis on inclusive governance.Sources say Azharuddin met with Chief Minister Revanth Reddy on Monday to finalise details of his new role. Once sworn in, he is expected to play an active role in the Congress's Jubilee Hills bypoll campaign, especially in engaging younger voters and the minority community.

# Beware: No More Automatic Work Permit Renewal In US!




Over the years, the working community in the United States had the privilege of having their work permit renewed automatically by the authorities. But that is not going to be the case anymore, and here is looking into the story.The United States Department of Home land Security announced a major policy change ending the automatic renewal of work permits for non-citizens starting October 30, 2025.Until now, immigrants who applied for the renewal of their Employment Autho rization Document before expiration were automatically given an extension of up to 540 days, allowing them to continue working legally while waiting for approval.Under the new rule, applicants will no longer receive this automatic extension. They must wait for their renewed EAD to be approved before resuming work. This decision is expected to impact thousands of legal immigrants, including a large number of Indian H-1B visa holders' spouses who rely on EADs for employment. Certain exceptions will still apply, especially for individuals under Temporary Protected Status or specific legal categories. Immigration experts have urged affected workers to plan renewals well in advance to avoid employment gaps when the new rule takes effect.It is evident that President Donald Trump is doing everything in his power to destabilise the immigration and working population in the United States.

# Trump Reducing Tariff? What He Said About Modi?




The United States president, Donald Trump is creating a peculiar situation for the Indian economy by imposing unreal tariffs. But with his latest public communication has implied that he could possibly be reducing the tariff very soon.In his latest communication at the global conference, Trump said he's doing a trade deal with India, and added he has great respect and love for Prime Minister Modi."We have a great relationship. Likewise, the Prime Minister of Pakistan is a great guy. They have a Field Marshal. You know why he's a Field Marshal? He's a great fighter. And so I know them all. I'm reading that seven planes were shot down. These are two nuclear nations. And they're really going at it. And I called Prime Minister Modi and said, we can't make a trade deal with you." Trump stated.Trump then spoke about how he played a significant role in the dilution of the prevailing war between India and Pakistan by using the trade weapon.They both said that. They're strong people. Prime Minister Modi is the nicest-looking guy. He's a killer. He's tough as hell. No, we will fight. I said, Whoa, this is the same man that I know. After literally two days, they called up and they said, we understand, and they stopped fighting. How is that? Isn't that amazing? Now, you think Biden would have done that? Trump concluded.

# U.S. Visa Rejected For Nobel Prize Winner: What's Up?



The new immigration policies brought up by the United States government has become a topic of discussion and there is a lot of debate happening on this matter. This matter has now reached a significant proportion as the United States has rejected visa to a Nobel prize winner himself.Nigerian Nobel winner and celebrated writer Wole Soyinka revealed that his U.S. non-immigrant visa was recently revoked, a move he believes may be linked to his criticism of former American President Donald Trump.The 91-year-old author said he received an official letter from the U.S. Consulate in Lagos dated October 23, 2025, stating that additional information became available after the visa had been granted, leading to its cancellation.Soyinka suggested that the decision might have followed his comments comparing Trump to Ugandan dictator. Despite the revocation, Soyinka expressed no frustration, saying he would not reapply for the visa as the matter, to him, represents a question of principle and personal dignity rather than travel inconvenience.The U.S. Embassy in Nigeria declined to comment, citing confidentiality around visa decisions, but reiterated that visas can be withdrawn at any time under U.S. law. The move has sparked discussions about freedom of speech and the possible political motivations behind visa restrictions.







# రిషభ్ పంత్ రీఎంట్రీ.. గెలుపుతో షురూ!



గాయంతో ఆటకు దూరమైన టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ పంత్ మైదానంలోకి అడుగుపెట్టాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్ వేదికగా సౌతాఫ్రికా-ఏతో గురువారం ప్రారంభమైన తొలి అనధికార టెస్ట్‌తో పంత్ పునరాగమనం చేశాడు.ఈ మ్యాచ్‌లో భారత్-ఏ జట్టును నడిపిస్తున్న రిషభ్ పంత్.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. ఇంగ్లండ్ పర్యటనలో నాలుగో టెస్ట్ సందర్భంగా రిషభ్ పంత్ పాదానికి తీవ్ర గాయమైన విషయం తెలిసిందే. అయినా నొప్పిని భరిస్తూనే బ్యాటింగ్ కొనసాగించిన పంత్.. ఆఖరి టెస్ట్ ఆడకుండానే స్వదేశానికి తిరిగి వచ్చాడు.గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో అతను ఇంటికే పరిమితమయ్యాడు. ఈ గాయం కారణంగా రిషభ్ పంత్.. ఆసియా కప్ 2025 టోర్నీతో పాటు ఆస్ట్రేలియా పర్యటనకు దూరమయ్యాడు. గాయం నుంచి కోలుకున్న పంత్ రంజీ ట్రోఫీలో ఢిల్లీ తరఫున రీఎంట్రీ ఇస్తారని అంతా అనుకున్నారు. కానీ పంత్ బరిలోకి దిగలేదు. సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌లకు సన్నాహకంగా జరుగుతున్న అనధికార టెస్ట్ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు.తొలి అనధికార టెస్ట్‌ను యువ ఆటగాళ్లు ఆడుతున్నా.. రెండో అనధికార మ్యాచ్‌కు సీనియర్ ఆటగాళ్లు బరిలోకి దిగనున్నారు. కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్ (వైస్-కెప్టెన్), దేవదత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్, హర్ష్ దూబే, అభిమన్యు ఈశ్వరన్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్‌లు బరిలోకి దిగనున్నారు. తొలి అనధికార మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా-ఏ నిలకడగా ఆడుతోంది. 27 ఓవర్లలో వికెట్ నష్టానికి 108 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అన్షుల్ కంబోజ్ ఒక వికెట్ పడగొట్టాడు.

# సెమీఫైనల్‌కు వర్షం ముప్పు.. మ్యాచ్ రద్దయితే..?



మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టీమిండియా కీలక పోరుకు సిద్దమైంది. మరికాసేపట్లో నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీ వేదికగా జరగనున్న సెమీఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన తలపడనుంది. ఈ చావో రేవో మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే టీమిండియా ప్రపంచకప్ ఆశలు సజీవంగా ఉండనున్నాయి. సుదీర్ఘ నిరీక్షణకు తెరపడాలంటే టీమిండియా ఈ గండం గట్టెక్కాలి.లీగ్ దశలో ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన కనబర్చింది. కానీ పేలవ బౌలింగ్ కారణంగా 331 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేక ఓటమికి తలవంచింది. సెమీఫైనల్లో కూడా టీమిండియా అదే స్థాయిలో గట్టిపోటీనిచ్చే అవకాశం ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉండటం భారత ఆటగాళ్లతో పాటు అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది.నవీ ముంబైలో ప్రస్తుతం వర్షం పడటం లేదు. కానీ ఆకాశం మేఘావృతమై ఉంది. ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్‌గా ఉన్నాయి. మరికాసేపట్లో భారీ వర్షం వచ్చే అవకాశాలు ఉన్నాయని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే నవీ ముంబై ఎల్లో అలర్ట్ జారీ చేశారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ సెమీఫైనల్ మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. ఆ సమయానికి భారీ వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని అక్కడి అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.అయితే ఈ మ్యాచ్‌కు శుక్రవారం(అక్టోబర్ 31) రిజర్వ్ డేగా కేటాయించారు. దురదృష్టకరమైన విషయం ఏంటంటే రేపు కూడా భారీ వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. నేడు కనీసం 20 ఓవర్ల ఆట సాధ్యం కాకపోతే.. ఆగిపోయిన ఓవర్ల నుంచే రిజర్వ్ డేన ఆటను కొనసాగిస్తారు. ఒక సారి టాస్ వేస్తే.. ఆ మ్యాచ్‌ను లైవ్‌గా పరిగణిస్తారు.రిజర్వ్ డే కూడా మ్యాచ్‌కు అంతరాయం కలిగిన రద్దయితే మాత్రం టేబుల్ టాపర్‌గా ఉన్న ఆసీస్ నేరుగా ఫైనల్ చేరుతుంది. మరోవైపు భారత్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. ఈ క్రమంలోనే భారత అభిమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వరణుడ దేవుడు శాంతించాలని, భారత్ ఫైనల్ చేరాలని పూజలు చేస్తున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్ టీమిండియాకు అందని ద్రాక్షగా ఉంది. గతంలో తృటిలో టీమిండియా టైటిల్ చేజార్చుకుంది. బుధవారం ఇంగ్లండ్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో సౌతాఫ్రికా విజయం సాధించి ఫైనల్ చేరిన సంగతి తెలిసిందే.

# కృతి శెట్టి ఇంకా వెయిటింగ్ లోనే..?



ఉప్పెన భామ కృతి శెట్టి తొలి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుని ఆ తర్వాత ఏమాత్రం ఇంపాక్ట్ చూపించలేకపోయింది. ఉప్పెన ఆ తర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు ఈ 3 సినిమాలు అమ్మడికి మంచి బజ్ తీసుకు రాగా ఇక ఆ తర్వాత చేసిన ప్రతి సినిమా గ్రాఫ్ పడిపోయేలా చేసింది కానీ అమ్మడికి ఏమాత్రం వర్క్ అవుట్ అవ్వలేదు. చివరగా మనమే అంటూ శర్వానంద్ తో ఒక అటెంప్ట్ చేసింది. అది కూడా ఆడియన్స్ ని ఏమాత్రం ఇంప్రెస్ చేయలేకపోయింది. బేబమ్మగా పాపులారిటీ తెచ్చుకున్నా కూడా కృతికి అసలు ఛాన్స్ లు రావట్లేదు.ఐతే తెలుగులో ఎలాగు అవకాశాలు లేవని అమ్మడు తమిళ్ లో తన ప్రయత్నాలు మొదలు పెట్టింది. రవి మోహన్ తో జినీ సినిమా ఏడాది క్రితమే చేసినా అది ఇంకా రిలీజ్ కాలేదు. డిసెంబర్ లో ఆ సినిమా రిలీజ్ ఉండొచ్చని తెలుస్తుంది. మరోపక్క యూత్ స్టార్ ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె అంటూ మరో సినిమా చేసింది కృతి శెట్టి. ఆ సినిమా అసలైతే ఈ దీవాళీకి రిలీజ్ అవ్వాల్సింది కానీ డ్యూడ్ రిలీజ్ ఉండటం వల్ల ప్రదీప్ ఎల్.ఐ.కె వాయిదా పడింది.ప్రదీప్ డ్యూడ్ కూడా సూపర్ హిట్ అయ్యింది కాబట్టి కృతి శెట్టి ఎల్.ఐ.కె మీద తన హోప్స్ అన్ని పెట్టుకుంది. అంతేకాదు ప్రదీప్ సినిమాలు తెలుగులో కూడా మంచి బజ్ ఏర్పరచుకుంటున్నాయి. అలా బేబమ్మ మళ్లీ టాలీవుడ్ లో తనపై డిస్కషన్ జరగాలని చూస్తుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో తనకు సరైన ఛాన్స్ రాబట్టుకునే వరకు పట్టు వదలట్లేదు అమ్మడు.ఈమధ్య సోషల్ మీడియా ఫోటో షూట్స్ లో కూడా తన స్కిన్ షోతో ఎట్రాక్ట్ చేస్తుంది. ఫోటో షూట్స్ వల్ల ఛాన్స్ లు వస్తాయా అన్నది కన్ఫర్మ్ గా చెప్పడం కష్టం కానీ ఆడియన్స్ కి తన గ్లామర్ తో బుట్టలో పడేయాలనే ప్లాన్ మాత్రం చాలా మంది హీరోయిన్స్ కి బాగానే వర్క్ అవుట్ అయ్యింది. ఎల్.ఐ.కె, జినీ రెండు సినిమాలు కూడా డిసెంబర్ లోనే రిలీజ్ టార్గెట్ పెట్టుకున్నాయి. ఈ రెండు సినిమాలు సక్సెస్ ఐతే కోలీవుడ్ లో అయినా బిజీ అవ్వాలని చూస్తుంది కృతి శెట్టి.ఐతే పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న టాలీవుడ్ మీదే కృతి ఫస్ట్ ఫోకస్ చేస్తుందని తెలుస్తుంది. ఐతే ఉప్పెన హిట్ తర్వాత వచ్చిన ప్రతి ఛాన్స్ ని కాదనకుండా చేసిన అమ్మడు ఆ టైం లోనే కాస్త ఆచి తూచి స్టోరీస్ ఎంపిక చేసుకుని ఉంటే ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని చెప్పొచ్చు.


# జైలర్ 2.. స్టార్స్ ను గట్టిగానే దింపుతున్నాడు కానీ..



'జైలర్ 2' గురించి వస్తున్న అప్‌డేట్స్ చూస్తుంటే డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడు. ఇది 'జైలర్'కు సీక్వెల్‌లా లేదు, ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలన్నిటినీ ఒకే స్క్రీన్‌పైకి తెస్తున్నట్లుంది. సూపర్‌స్టార్ రజినీకాంత్ లీడ్ చేస్తుండగా, ఫస్ట్ పార్ట్‌లో క్లైమాక్స్‌ను షేక్ చేసిన శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్ ఈసారి కూడా కంటిన్యూ అవుతున్నారని టాక్.అయితే, ఈసారి లిస్ట్ ఇక్కడితో ఆగలేదు. ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించేలా, ఈ గ్యాంగ్‌లోకి నటసింహం నందమూరి బాలకృష్ణ పేరు కూడా గట్టిగా వినిపిస్తోంది. అంతేకాదు, మలయాళం నుంచి ఫహాద్ ఫాసిల్, బాలీవుడ్ నుంచి విద్యా బాలన్, తమన్నా పేర్లు కూడా బజ్‌లో ఉన్నాయి. ఇక కోలీవుడ్ నుంచి ఎస్.జె. సూర్య, సంతానం, సూరజ్ వెంజరమూడు.. ఇలా లిస్ట్ చూస్తుంటేనే హైప్ మాక్స్ రేంజ్‌కి వెళ్లిపోయింది.కానీ, ఇక్కడే అసలు భయం మొదలవుతోంది. 'జైలర్ 1' సూపర్ హిట్ అయి ఉండొచ్చు, కానీ ఆ సినిమాను నిలబెట్టింది నెల్సన్ కంటెంట్ కంటే ఎక్కువగా అనిరుధ్ మ్యూజిక్, బీజీఎం అని చాలా మంది నమ్ముతారు. స్వయంగా రజినీకాంత్ కూడా ఇదే మాట చెప్పారు. ఆఖరి 20 నిమిషాల్లో వచ్చిన క్యామియోలు సినిమా రేంజ్‌ను మార్చేశాయి తప్ప, సినిమా మొత్తం గ్రిప్పింగ్‌గా ఉందనే టాక్ రాలేదు. ఇక విడుదలైన టైమింగ్ హెల్ప్ అవ్వడంతో సినిమా లెక్క 800 కోట్లకు వెళ్ళింది.ఇప్పుడు నెల్సన్ మళ్లీ అదే ఫార్ములాను నమ్ముకున్నట్లు కనిపిస్తోంది. కేవలం స్టార్ పవర్‌ను నమ్ముకుని సినిమా తీస్తే ఏమవుతుందో రీసెంట్‌గా 'కూలీ'తో లోకేష్ కనగరాజ్ ప్రూవ్ చేశాడు. 'కూలీ' కోసం రజినీకాంత్‌తో పాటు నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర లాంటి భారీ స్టార్లను తీసుకొచ్చారు. కానీ, కంటెంట్ వీక్‌గా ఉండటంతో సినిమా దారుణంగా ఫ్లాప్ అయింది. చివరికి అనిరుధ్ మ్యూజిక్ కూడా ఆ సినిమాను కాపాడలేకపోయింది.ఇప్పుడు నెల్సన్ కూడా 'కూలీ' చేసిన తప్పే చేస్తున్నాడా? రజినీ, బాలయ్య, మోహన్‌లాల్, ఫహాద్.. ఇంత మంది పవర్‌హౌస్ పెర్ఫార్మర్లను పెట్టుకుని, వాళ్లకు బలమైన పాత్రలు రాశాడా? లేక కేవలం వాళ్ల స్టార్‌డమ్‌ను క్యామియోల కోసం వాడుకుంటున్నాడా? అనేది పెద్ద ప్రశ్న. 'కూలీ' రిజల్ట్ తర్వాత ఆడియెన్స్‌కు ఒకటి క్లియర్‌గా అర్థమైంది. వాళ్లకు స్టార్ల జాతర కాదు, సాలిడ్ కథ కావాలి. ఇప్పుడు నెల్సన్ చేతిలో ఆ కథ ఉందా లేక స్టార్లను చూపిస్తూ మళ్లీ అనిరుధ్ మ్యూజిక్‌పైనే భారం వేస్తాడా అనేది చూడాలి.

# బోల్డ్ రోల్‌లో దియా మీర్జా సూటవుతుందా?

బాలీవుడ్ నటి దియా మీర్జా గురించి పరిచయం అసవరం లేదు. అమ్మడు అక్కడ చాలా సినిమాలు చేసింది. తమిళ్, బెంగాలీ పరిశ్రమలోనూ పని చేసింది. కానీ హైదరాబాద్ నటి తెలుగులో మాత్రం పెద్ద స్టార్ కాలేకపోయింది. అమ్మడు పుట్టి పెరిగింది...చదువు అంతా హైదరాబాద్ లోనే. కానీ కుటుంబంతో ముంబై కి షిఫ్ట్ అయిన తర్వాత ముంబై స్వస్థలంగా మారింది. ఈ నేపథ్యంలోనే బాలీవుడ్ లో ఎంట్రీ



ఇచ్చింది. అక్కడ కెరీర్ ప్రారంభమైన రెండు దశాబ్దాలకు టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. కింగ్ నాగార్జున హీరోగా నటించిన ది వైల్డ్ డాగ్ తో ఎంట్రీ ఇచ్చింది.ఈ సినిమా ఎంట్రీ సమయంలోనే టాలీవుడ్ లోనూ సత్తా చాటాలి అన్న ఆసక్తిని వ్యక్తం చేసింది. వైల్డ్ డాగ్ రిలీజ్ అనంతరం నటిగా మరిన్ని అవకాశాలు వస్తాయని ఆశించింది. కానీ ఆ సినిమా వైఫల్యం చెందడంతో దియా మీర్జా అనుకున్నంతగా తెలుగు ఆడియన్స్ కు కనెక్ట్ కాలేదు. కొత్త అవకాశాలు రాలేదు. మళ్లీ యధావిధిగా హైదరాబాద్ లో బాలీవుడ్ లో బిజీ అయింది. అయితే వైల్డ్ డాగ్ రిలీజ్ అనంతరం బాలీవుడ్ లో కూడా పెద్దగా సినిమాలు చేయలేదు. మూడు నాలుగు సినిమాలకే పరిమితమైంది. ఏడాదికి ఒక సినిమా చొప్పున చేసుకుంటూ వచ్చింది.అయితే అమ్మడికి నేరేటర్ గా పని చేసిన అనుభవం ఉండటంతో ఆ రకంగానూ కొన్ని సినిమాలకు పనిచేసింది. తాజాగా ఈ బ్యూటీకి ఇండో-జర్మన్ దర్శకుడితో పనిచేసే అవకాశం వచ్చింది. 'వన్స్ అగైన్' టైటిల్ తో దర్శకుడు కన్వాల్ సేథీ ఓ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ కంటెంట్ తో నిండిన చిత్రమని సమాచారం. ఇందులో రాహుల్ భట్ మెయిన్ లీడ్ పోషిస్తున్నాడు. ఫీమేల్ లీడ్ కి దియా మీర్జాను ఎంపిక చేసారు. ఇందులో దియా పాత్ర బోల్డ్ గా ఉంటుందని సమాచారం. రాహుల్ భట్ తో ఇంటిమేట్ సన్నివేశాల్లో నటించాల్సి ఉంటుందని వార్తలొస్తున్నాయి.అయితే దియా మీర్జా బోల్డ్ అటెంప్ట్ చేసింది తక్కువే. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ దర్శకుడి ప్రాజెక్ట్ కి ఎంతవరకూ సెట్ అవుతుందో చూడాలి. 25 ఏళ్ల కెరీర్ లో 40కి పైగా సినిమాలు చేసింది. కానీ వాటిలో విజయాలు తక్కువ కావడంతో? అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. తన జనరేషన్ భామలు సినిమా అవకాశాలు రానప్పటికీ ఓటీటీలతో బిజీ అవుతున్నారు. దియా మీర్జా మాత్రం ఆ రకంగానూ ముందుకు వెళ్లలేకపోతుంది. మరి కొత్త సినిమా అలాంటి అవకాశాలకు బాట వేస్తుందేమో చూడాలి.

# వృద్ధాప్యం వ్యాధి కాదు.. అందమైన అనుభవం..

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరియర్ మహా అయితే 10,15 సంవత్సరాలు ఉంటుంది. అది కూడా ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసుకుంటేనే అన్ని సంవత్సరాలు ఇండస్ట్రీలో కొనసాగుతారు. మధ్యలో ఫ్లాప్స్ వచ్చినా ప్రేక్షకులను మెప్పించలేకపోయినా కూడా సినిమాల్లో ఆఫర్స్ రావు. అలాంటివారు చాలా తక్కువ సమయంలోనే ఇండస్ట్రీని వదిలి వెళ్ళిపోతారు. ఒకప్పుడు సినిమాల్లో హీరోయిన్స్ 10 సంవత్సరాలు ఉంటే చాలు.. 30 ఏళ్లు వచ్చాక పెళ్లి చేసుకొని ఇండస్ట్రీకి గుడ్ బై చెబితే చాలు అనే విధంగానే ఉండేవారు. కానీ ఇప్పటి జనరేషన్ హీరోయిన్లకి మాత్రం 40 ఏళ్లు దాటినా అవకాశాలు వస్తూనే ఉన్నాయి.అప్పట్లో హీరోయిన్ కి 30 ఏళ్లు దాటితే అవకాశాలు రాకపోయేవి.కానీ ఇప్పుడు 50 ఏళ్ళు ఉన్న హీరోయిన్ల కోసం కూడా మంచి మంచి పాత్రలు రాస్తున్నారు. అయితే తాజాగా హీరోయిన్ల ఏజ్ గురించి.. ఆఫర్స్ గురించి.. వృద్ధాప్యం గురించి.. 30 ఏళ్లలోపే పెళ్లి , పిల్లలు అన్న కాన్సెప్ట్‌పై కూడా తమన్నా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "గతంలో ఒక హీరోయిన్ కెరియర్ 30 ఏళ్ల వయసుతో ముగుస్తుందని అనుకునేవారు. కానీ ఇప్పుడు వయసు అనుభవంతో మంచి మంచి పాత్రలు వస్తున్నాయి. ఒకప్పుడు నేను ఇండస్ట్రీ లోకి వచ్చినప్పుడు 30 ఏళ్లు రాకముందే పెళ్లి చేసుకొని పిల్లల్ని కనడానికి ప్లాన్ చేసుకున్నాను.కానీ ఆ 30 ఏళ్ల వయసులోనే నా జీవితం ఏంటో నాకు అర్థమైంది. అప్పుడే అన్ని తెలుసుకున్నాను.. దీనికి తోడు 35 ఏళ్ల వయసు దాటిన హీరోయిన్లకు కూడా ఇండస్ట్రీలో మంచి మంచి పాత్రలు వస్తున్నాయి.. దీనివల్ల ఇండస్ట్రీలో ఎన్నో మార్పులు చేర్పులు వచ్చాయి.. అందుకే నేను పెట్టుకున్న ప్రణాళికను కూడా పక్కన పెట్టేసాను. వృద్ధాప్యం అనేది వ్యాధి కాదు. నిజానికి వృద్ధాప్యం అనేది చాలా అందంగా ఉంటుంది. మన అనుభవాలకు వృద్ధాప్యం ప్రతిబింబం లాంటిది" .అంటూ తమన్నా చెప్పుకొచ్చింది.తమన్నా 35 ఏళ్ల వయసు దాటినా కూడా ఇంకా ఇండస్ట్రీలో రాణిస్తోంది. సినిమాల్లో హీరోయిన్ రోల్స్ ఎక్కువగా రాకపోయినప్పటికీ స్పెషల్ సాంగ్ లు చేస్తూ ఇండస్ట్రీలో యాక్టివ్ గా ఉంటుంది. అలా ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం నాన్ స్టాప్ గా వర్క్ చేస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో విశాల్ భరద్వాజ్ డైరెక్షన్లో వస్తున్న 'ఓ రోమియో' అనే సినిమాలో షాహిద్ కపూర్ సరసన నటిస్తోంది.. ఈ మూవీ ఈ ఏడాది చివర్లో లేక వచ్చే ఏడాది ప్రారంభంలో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది.. అలాగే పౌరాణిక థ్రిల్లర్ అయినటువంటి 'ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే మూవీలో కూడా తమన్నా భాగం అవుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM